జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాపాలన

NEWS IS RIGHT

Published from Hyderabad, Vishakhapatnam, Vijayawada*

https://prajapalana.com/epaper.php








సంపుటి 5 సంచిక 14 | హైదరాబాద్, నవంబరు 04 గురువారం 2021 | 8 పేజీలు | వెల : 5.00


## భారత్ బయోటెక్ కొవాగ్జిన్ కి..

# డబ్ల్యూహెచ్‌వో గుర్తింపు



హైదరాబాద్,నవంబర్3 (ప్రజాపాలన ప్రతినిధి) : కొవాగ్జిన్ అత్యవసన వినియోగానికి అనుమతించింది డబ్ల్యూహెచ్‌వో టెక్నికల్ అడ్వైజరీ కమిటి. భారత్ బయోటెక్ రూపొందించిన కొవాగ్జిన్ కు డబ్ల్యూహెచ్‌వో గుర్తింపు లభించింది. కొవాగ్జిన్‌కు ప్రపంచ ఆరోగ్య సంస్థ నుంచి ఆమోదం కోసం భారత్ బయోటెక్ ప్రయత్నాలు చేసింది. కొవాగ్జిన్ టీకాను అత్యవసర జాబితాలో చేర్చాలని భారత్ బయోటెక్ సంస్థ ఈ ఏడాది ఏప్రిల్‌లో ప్రపంచ ఆరోగ్య సంస్థకు దరఖాస్తు చేసుకుంది. .. ఎమర్జెన్సీ యూజ్ లిస్టింగ్ కోసం ఈవోఐ(ఎక్స్‌ప్రెస్ ఆఫ్ ఇంట్రెస్ట్) సమర్పించింది. ఈ క్రమంలోనే జూలై 6న వ్యాక్సిన్ డేటా రోలింగ్ ప్రక్రియను ప్రారంభించినట్టుగా డబ్ల్యూహెచ్‌వో తెలిపింది. అత్యవసర వినియోగ జాబితాలో చేర్చేందుకు అవసరమైన సమాచారాన్ని డబ్ల్యూహెచ్‌వో కు ఇప్పటికే సమర్పించామని భారత్ బయోటెక్ వర్గాలు తెలిపాయి. అయితే కొవాగ్జిన్ కు సంబంధించి అదనపు సమాచారం కావాలని డబ్ల్యూహెచ్ఓకు చెందిన సాంకేతిక సలహా సంఘం మంగళవారం భారత్ బయోటెక్‌ను కోరింది. కొవాగ్జిన్ కు అనుమతుల జారీ ప్రక్రియ **(మిగతా 2లో..)**

# టీమిండియా కోచ్ గా రాహుల్ ద్రవిడ్



న్యూఢిల్లీ,నవంబర్3 (ప్రజాపాలన ప్రతినిధి) : భారత క్రికెట్ జట్టు (టీమిండియా) హెడ్ కోచ్ గా రాహుల్ ద్రావిడ్ నియమించింది బీసీసీఐ. తన నిర్ణయాన్ని కొద్దిసేపటి క్రితం బీసీసీఐ అధికారికంగా వెల్లడించింది. ప్రస్తుతం హెడ్ కోచ్ గా ఉన్న రవిశాస్త్రి పదవీకాలం టీ20 ప్రపంచకప్ తర్వాత ముగియనున్న విషయం తెలిసిందే. దీంతో ఆయన స్థానంలో రాహుల్ ద్రావిడ్ ను ఎంపిక చేసింది బీసీసీఐ. అనేక తర్జన భర్జనలు, విశ్లేషణల తర్వాత ద్రవిడ్ ఎంపికకు బీసీసీఐ మొగ్గు చూపింది. తన నియామకంపై రాహుల్ ద్రావిడ్ స్పందించి సంతోషం వ్యక్తం చేశారు. ప్రస్తుతం ఉన్న కోచ్ రవిశాస్త్రి హయాంలో భారత జట్టు అద్భుతమైన విజయాలను సాధించిందని కొనియాడారు. ఇదే విజయపరంపరను ఆటగాళ్లందరి సహకారంతో ముందుకు తీసుకెళ్లేందుకు కృషి చేస్తానని స్పష్టం చేశారు రాహుల్ ద్రవిడ్.

# తగ్గిన పెట్రోల్, డీజిల్ ధరలు



న్యూఢిల్లీ,నవంబర్3 (ప్రజాపాలన ప్రతినిధి) : దీపావళి పండుగ సందర్భంగా దేశ ప్రజలకు శుభవార్త తెలిపింది కేంద్ర ప్రభుత్వం. ముఖ్యంగా వాహనాదారులు పెరిగిన పెట్రోల్,డీజిల్ ధరలతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. వీరికి ఉపశమనం కలిగించేలా పెట్రోల్, డీజిల్ పై ఎక్సైజ్ సుంకం తగ్గిస్తున్నట్లు ప్రకటించింది. గతంలో ఎన్నడూ లేనంతగా ఎక్సైజ్ ట్యాక్స్ ను భారీగా తగ్గించింది కేంద్రం. లీటర్ పెట్రోల్ పై రూ.5 తగ్గించగా..లీటర్ డీజిల్ పై 10 రూపాయలను తగ్గిస్తున్నట్లు తెలిపింది. తగ్గిన ఎక్సైజ్ సుంకం గురువారం నుంచి అమల్లోకి రానున్నాయి. కొంత కాలంగా భారీగా పెరిగిన పెట్రోల్,డీజిల్ ధరలతో తీవ్రంగా ఇబ్బంది పడిన వాహనదారులు ... తాజాగా కేంద్రం తగ్గించిన ధరలతో సంతోషం వ్యక్తం చేస్తున్నారు.

## అల్మాస్ పూర్ ఘటన బాధాకరం



ఎల్లారెడ్డిపేట, నవంబర్3 (ప్రజాపాలన ప్రతినిధి) :ఎల్లారెడ్డిపేట మండలం, అల్మాస్ పూర్ గ్రామంలో ఆరేళ్ల చిన్నారిపై జరిగిన అత్యాచార ఘటన బాధాకరమని మంత్రి కేటీఆర్ అన్నారు. బాధిత కుటుంబానికి అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. హైదరాబాద్?లో నిలోఫర్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న బాలికను చూసి.. ఆమె కుటుంబ సభ్యులను పరామర్శించారు. సమాజంలో ఇలాంటి సంఘటనలు జరగడం బాధాకరమని కేటీఆర్ అన్నారు. నిందితుడు ఎవరైనా కఠిన శిక్షపడాల్సిందేనన్నారు. బాధిత కుటుంబాన్ని అన్ని విధాలుగా ఆదుకుంటామని కేటీఆర్ హామీ ఇచ్చారు. పాపకి అవసరమైన మెరుగైన వైద్యం అందించాలని ఆసుపత్రి వైద్యులకు కేటీఆర్ సూచించారు.

## రూ.100తో ఆర్టీసీ బస్సులో రోజంతా ప్రయాణం



హైదరాబాద్నవంబర్3 (ప్రజాపాలన ప్రతినిధి) :ప్రయాణికులకు బంపర్ ఆఫర్ ప్రకటించింది టీఎస్ఆర్టీసీ. పెరుగుతున్న పెట్రోల్ ధరలతో ఆందోళన చెందొద్దని.. రూ. 100 చెల్లించి 24 గంటల పాటు హైదరాబాద్ లో ఎక్కడి నుంచి ఎక్కడికైనా ప్రయాణం చేయొచ్చని ప్రకటించారు టీఎస్ ఆర్టీసీ ఎండీ సజ్జనార్. టీ24 పేరిట 24 గంటలు చెల్లుబాటయ్యే టికెట్ ను తీసుకొచ్చామన్నారు. టీ 24 టికెట్లు బస్ కండక్టర్ వద్ద అందుబాటులో ఉంటాయన్నారు. ఈ టికెట్ తో ఆర్డినరీ,సబ్ఆర్బన్, మెట్రో ఎక్స్ ప్రెస్ , డీలక్స్ బస్సుల్లో కూడా ఎంత దూరమైనా ప్రయాణం చేయొచ్చన్నారు. అలాగే డ్రైవర్లు డ్యూటీలో ఉండగా పాన్ మసాలా,గుట్కా తినకూడదని ఉత్తర్వులు జారీ చేశారు.




# విద్యార్థులకు బంపరాఫర్

## కేసీఆర్ సర్కార్ గుడ్‌న్యూస్..



హైదరాబాద్నవంబర్3 (ప్రజాపాలన ప్రతినిధి) :రాష్ట్రంలో నిరుద్యోగ సమస్యపై తీవ్ర విమర్శలెదుర్కొంటున్న కేసీఆర్ సర్కార్ విద్యార్థులను కరుణించింది. నర్సింగ్ విద్యార్థులకు భారీ గుడ్ న్యూస్ చెప్పింది. దీపావళి పండుగ కానుకగా బంపరాఫర్ ప్రకటించింది. ప్రభుత్వ కళాశాలల్లో నర్సింగ్ కోర్సు చదువుతున్న విద్యార్థులకు స్టైఫండ్ పెంచుతూ కీలక నిర్ణయం తీసుకుంది. జీఎన్ఎం, బీఎస్సీ నర్సింగ్, ఎమ్మెస్సీ నర్సింగ్ చదువుతున్న విద్యార్థులకు స్టైఫండ్ భారీగా పెంచుతున్నట్లు ప్రకటించింది.ఇప్పటి వరకూ జీఎన్ఎం నర్సింగ్ విద్యార్థులకు రూ.1,500లుగా ఉన్న స్టైఫండ్‌ను మూడు రెట్లకు పైగా పెంచింది. మొదటి సంవత్సరవం విద్యార్థులకు స్టైఫండ్‌ను రూ.5 వేలకు పెంచింది. సెకండియర్ విద్యార్థులకు రూ.1,700 నుంచి రూ.6 వేలకు పెంపుదల చేసింది. అలాగే థర్డ్ ఇయర్ విద్యార్థులకు రూ.1,900 నుంచి రూ.7 వేలకు పెంచుతూ నిర్ణయం తీసుకుంది.బీఎస్సీ నర్సింగ్ మొదటి సంవత్సరం విద్యార్థులకు రూ.1500 నుంచి రూ.5 వేలు, రెండో ఏడాది రూ.1,700 నుంచి రూ.6 వేలు, మూడో సంవత్సరం విద్యార్థికి రూ.1,900 నుంచి రూ.7 వేలకు, ఫైనలియర్ విద్యార్థులకు రూ.2,200 నుంచి రూ.8 వేలకు పెంచారు. ఎమ్మెస్సీ మొదటి సంవత్సరం విద్యార్థులకు రూ.9 వేలు, రెండో ఏడాది రూ.10 వేలు చెల్లించనుంది. నిమ్స్ నర్సింగ్ విద్యార్థులకు కూడా స్టైఫండ్ పెంపుదల వర్తిస్తుందని ప్రభుత్వం పేర్కొంది.



# మోదీ కేదార్నాథ్ పర్యటన..

**దేశవ్యాప్తంగా ఆధ్యాత్మిక కార్యక్రమాలు: బీజేపీ నేత తరుణ్ చుగ్**

న్యూఢిల్లీ,నవంబర్3 (ప్రజాపాలన ప్రతినిధి) :ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నవంబర్ 5న (శుక్రవారం) కేదర్నాథ్ ఆలయాన్ని సందర్శించనున్నారని భారతీయ జనతా పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి తరుణ్ చుగ్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా ప్రధాని మోదీ కేదర్నాథ్ ధామ్ మంచ్‌దార్‌లో ప్రత్యేక ప్రార్థనల్లో పాల్గొంటారని బుధవారం ఓ ప్రకటన విడుదల చేశారు. ప్రార్థనల అనంతరం మోదీ శ్రీ సద్గురు ఆది శంకరాచార్యుల సమాధిని సందర్శిస్తారని.. అనంతరం ఆయన విగ్రహం ఆవిష్కరిస్తారని పేర్కొన్నారు. అంతేకాకుండా పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన, ప్రారంభోత్సవాలు కూడా చేయనున్నారని తరుణ్ చుగ్ తెలిపారు. ప్రధానమంత్రి కేదార్‌నాథ్ ధామ్ యాత్ర నేపథ్యంలో భారతీయ జనతా పార్టీ జాతీయ అధ్యక్షుడు జగత్ ప్రకాష్ నడ్డా శుక్రవారం నాడు దేశవ్యాప్తంగా సాంస్కృతిక పునరుజ్జీవన కార్యక్రమాలను నిర్వహించాలని పిలుపునిచ్చారని తెలిపారు. ఈ కార్యక్రమంలో సాధువులు, కేంద్రమంత్రులు, బీజేపీ పాలిత రాష్ట్రాల ముఖ్యమంత్రులు, రాష్ట్ర బీజేపీ అధ్యక్షులు, ఇతర నాయకులు కార్యక్రమంలో పాల్గొననున్నట్లు తెలిపారు. **(మిగతా 2లో..)**

# టీమిండియా ఘన విజయం..



న్యూఢిల్లీ,నవంబర్3 (ప్రజాపాలన ప్రతినిధి) : రెండవ మ్యాచ్‌లో భాగంగా అబుదాబిలోని షేక్ జాయెద్ క్రికెట్ స్టేడియంలో భారత్ వర్సెస్ ఆఫ్ఘనిస్తాన్ మ్యాచ్ జరిగింది. ముచ్చటగా కోహ్లీసేన టాస్ ఓడి బ్యాటింగ్ చేసింది. నిర్ణీత 20 ఓవర్లలో 2 వికెట్లు కోల్పోయి 210 పరుగులు సాధించింది. దీంతో ఆఫ్ఘనిస్తాన్ ముందు 211 పరుగుల భారీ లక్ష్యాన్ని ఉంచింది. అయితే భారీ లక్ష్యాన్ని సాధించే క్రమంలో ఆఫ్ఘనిస్తాన్ టీం తడబడింది. భారత్ ఇచ్చిన లక్ష్యాన్ని చేరుకోలేకపోయింది. నిర్ణీత 20 ఓవర్లలో 7 వికెట్లు కోల్పోయి 144 పరుగులు మాత్రమే చేసింది. దీంతో టీమిండియా 66 పరుగుల తేడాతో ఆఫ్ఘనిస్తాన్‌పై ఘన విజయం సాధించింది.సాధించాల్సిన రన్ రేట్ భారీగా ఉండడంతో ఆఫ్ఘన్ బాట్స్‌మెన్లు భారీ షాట్లు ఆడేక్రమంలో వరుసగా వికెట్లు కోల్పోయారు. హజ్రతుల్లా జజాయ్ 13, మహ్మద్ షాజాద్ 0, రహ్మనుల్లా గుర్బాజ్19, గుల్బాదిన్ నాయబ్ 18, నజీబుల్లా జద్రాన్ 11, మహ్మద్ నబీ 35, కరీం జనత్ 42 నాటౌట్, షరాఫుద్దీన్ అష్రఫ్ 2 నాటౌట్, రషీద్ ఖాన్ 0 పరుగులతో నిలిచారు. పవర్ ప్లేలోనే దాదాపు మూడు వికెట్లు కోల్పోయి పీకల్లోతూ కష్టాల్లో పడింది. **(మిగతా 2లో..)**




# అర్హులైన పోడు రైతులకు పట్టాలు:జిల్లా కలెక్టర్ భారతి హొలికేరి





మంచిర్యాల బ్యూరో, నవంబర్ 3, ప్రజాపాలన :ఆర్.ఓ.ఎఫ్.ఆర్. 2005 చట్టం ప్రకారం జిల్లాలో పోడు వ్యవసాయం చేస్తున్న అర్హత గల రైతులకు పట్టాలు అందించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ భారతి హొలికేరి అన్నారు. బుధవారం జిల్లాలోని సి.సి.సి. నస్పూర్లో గల సింగరేణి అతిథి గృహంలో సమగ్ర గిరిజనాభివృద్ధి సంస్థ ఉట్నూర్ ప్రాజెక్టు అధికారి అంకిత్, జిల్లా అటవీ అధికారి శివాని డొంగ్రె, జిల్లా అదనపు కలెక్టర్ మధుసూదన్నాయక్ లతో కలిసి ప్రత్యేక అధికారులు, రాజస్వ మండల అధికారులు, అటవీ డివిజనల్ అధికారులు, మండల పరిషత్ అభివృద్ధి అధికారులు, మండల పంచాయతీ అధికారులు, మండలాల తహశిల్దార్లతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఈ నెల 8 నుండి అటవీ ఆక్రమిత భూములపై కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని, జిల్లాలోని అన్ని రాజకీయ పార్టీలతో అర్.ఓ.ఎఫ్.ఆర్., అడవి పరిరక్షణతో పాటు అటవీ భూమి ఆక్రమణకు గురి కాకుండా తగు చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. అటవీ హక్కుల పరిరక్షణ కమిటీ ఆధ్వర్యంలో జిల్లాలోని మండలాలు, గ్రామాలు, హాబిటేషన్లలో జిల్లా, మండల, గ్రామ స్థాయిలలో సభలు ఏర్పాటు చేయడం జరుగుతుందని, ఇందులో భాగంగా మొదటగా జిల్లా స్థాయిలో, తరువాత మండల, గ్రామ స్థాయిలో ప్రత్యేక అధికారులకు శిక్షణ అందించడం జరుగుతుందని తెలిపారు. రెవెన్యూ, అటవీ శాఖల అధికారులు సమన్వయంతో అడవిని కాపాడేందుకు అవసరమైన చర్యలు చేపట్టాలని పేర్కొన్నారు. జిల్లాలో 311 గ్రామపంచాయతీలు, 86 రెవెన్యూ గ్రామాలు, 106 ఉన్నాయని, 8 వేల 400 ఎకరాలలో పోడు వ్యవసాయం సాగు చేస్తున్నారని తెలిపారు. ఆర్.ఓ.ఎఫ్.ఆర్.-2005 చట్టం ప్రకారం తేది : 13-12-2005కు ముందు నుండి భూములు సాగు చేస్తున్న షెడ్యూల్డ్ కులాల వారు అర్హులని, ఇతరులకు 75 సంవత్సరాల పాటు 3 తరాలుగా సాగు చేసుకుంటున్న వారికి ఈ చట్టం వర్తిస్తుందని, ఒక వ్యక్తి పేరిట 10 ఎకరాల కంటే మించి భూమి ఉండరాదని, భార్యభర్తల పేరిట జాయింట్ పట్టా ఉండాలని తెలిపారు. గ్రామసభల ఏర్పాటు సమయంలో 50 శాతం కంటే ఎక్కువగా మెజార్టీ ఉండాలని, ఫారెస్ట్ రైట్ కమిటీ పరిధిలో నిర్వహించు గ్రామసభల్లో నిబంధనల ప్రకారం సభ్యులు ఉండాలని, మహిళలు, ఎస్.టి. వారు లేని చోట చట్టం మేరకు ప్రత్యామ్నాయం తీసుకోవాలని తెలిపారు. రాజస్వ మండల అధికారి స్థాయిలో ఆర్.డి.ఓ. చైర్మన్ గా కమిటీ ఏర్పాటు చేయడం జరుగుతుందని, ప్రభుత్వ నిబంధనల మేరకు ఈ నెల 5వ తేదీ లోగా ఫారెస్ట్ రైట్ కమిటీ ఏర్పాటు చేసే విధంగా సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవాలని అన్నారు., ఈ కమిటీలో 1/3 భాగం ఎస్.టి., 1/3 భాగం మహిళలు ఉండాలని, సంబంధిత సభ్యుల పేర్లు నిర్ణీత ఫార్మాట్లో సిద్ధం చేసి జిల్లా కలెక్టరేట్ అందించాలని తెలిపారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు ఈ నెల 8వ తేదీ నుండి దరఖాస్తులు స్వీకరించడం జరుగుతుందని, మండల స్థాయిలో 5వ తేదీన, గ్రామపంచాయతీ స్థాయిలో 7వ తేదీన సమావేశాలు ఏర్పాటు చేసుకొని సిద్ధంగా ఉండాలని అన్నారు. తహశిల్దార్లు, మండల పరిషత్ అభివృద్ధి అధికారులు, మండల పంచాయతీ అధికారులు, అటవీ అధికారులు, బీట్, సెక్షన్ అధికారులతో పాటు సర్పంచ్లకు శిక్షణ ఇవ్వడం జరుగుతుందని, గ్రామ స్థాయిలో బృందాలు, మండల స్థాయిలో ప్రత్యేక అధికారులను ఏర్పాటు చేయడంతో పాటు పర్యవేక్షించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మంచిర్యాల, బెల్లంపల్లి రాజస్వ మండల అధికారులు వేణు, శ్యామలాదేవి, సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# మోదీ కేదార్నాథ్ పర్యటన..

(మొదటి పేజీ తరువాయి)

దేశ సాంస్కృతిక వారసత్వాన్ని చెక్కుచెదరకుండా ఉంచేందుకు.. అదేవిధంగా ప్రధానమంత్రి కేధర్నాథ్ యాత్రలో భాగంగా.. ఆది శంకరాచార్యులను స్మరించుకునేందుకు ఈ కార్యక్రమం చేపట్టామన్నారు. దీంతో శంకరాచార్యుల అఖండ యాత్రలో భాగంగా దేశ వ్యాప్తంగా ఉన్న ప్రధాన 87 మంచ్దార్లలో సాధువులు, మహామండలేశ్వరులు, ఆయా నిర్వాహకులు కూడా పాల్గొననున్నట్లు తెలిపారు. ఆధ్యాత్మిక చైతన్యానికి ఈ కార్యక్రమాలతో కొత్త నిర్వచనాన్ని తెలపనున్నట్లు వివరించారు. దేశంలో ఆధ్యాత్మిక విలువలు, ఆధ్యాత్మిక చైతన్యాన్ని మేల్కొల్పడానికి ఆది శంకరాచార్యులు చేసిన అద్భుతమైన పనిని దేశప్రజలకు వివరించనున్నట్లు తెలిపారు. దీనికోసం భారతీయ జనతా పార్టీ ప్రత్యేక కార్యక్రమాన్ని రూపొందించినట్లు తెలిపారు.ప్రధాని మోదీ కేధర్నాథ్ పర్యటనను.. చూసేలా పలు దేవాలయాల దగ్గర ప్రత్యేక ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమం పౌరుల్లో ఆధ్యాత్మిక చైతన్యం రగిలిస్తుందని అభిప్రాయపడ్డారు. 2013లో సంభవించిన భయంకరమైన వరదల తర్వాత.. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఆధ్వర్యంలో కెదర్నాథ్ ధామ్ పునర్నిర్మాణం జరిగిందన్నారు. ప్రతి ప్రాజెక్ట్ను ఆయన సమీక్షించడంతోపాటు పర్యవేక్షిస్తూ వచ్చారన్నారు. జగద్గురు ఆది శంకరాచార్యులు అద్వైత వేదాంత సిద్ధాంతాన్ని ఏకీకృతం చేసిన భారతీయ తత్వవేత్త , వేదాంతవేత్త. క్రీ.శ. 788 820 మధ్య కాలంలో శంకరులు జీవించారు. ఈ క్రమంలో హిందూమతాన్ని ప్రచారం చేసిన త్రిమతాచార్యులలో ప్రథములు.ప్రధాని మోదీ పర్యటన నేపథ్యంలో కేదార్నాథ్లో భద్రతా దళాను మోహరించారు. దీంతోపాటు ఆలయాన్ని 8 క్వింటాల పూలతో అలంకరించారు.

# టీమిండియా ఘన విజయం..

(మొదటి పేజీ తరువాయి)

అక్కడి నుంచి ఏ దశలోనూ కోలుకోలేకపోయింది.ఇక టీమిండియా బౌలర్లలో షమీ 3, అశ్విన్ 2, జడేజా, బుమ్రా తలో వికెట్ పడగొట్టారు.సూపర్-12 గ్రూప్-2లోని ఈ మ్యాచ్ టీమ్ ఇండియా ఆశలకు చిట్టచివరి ఆశగా మిగలడంతో ఈ మ్యాచులో ధీటుగా ఆడాలని ప్లేయర్లు అనుకున్నట్లుగానే భారత ఓపెనర్లు బ్యాటింగ్ చేస్తున్నారు. డూ ఆర్ డై మ్యాచులో ఓపెనర్లు రోహిత్ శర్మ 74(47 బంతులు, 8 ఫోర్లు, 3సిక్సలు), కేఎల్ రాహుల్ 69(48 బంతులు, 6 ఫోర్లు, 2 సిక్సులు) ఇద్దరూ కలిసి 140 పరుగుల భాగస్వామ్యం అందించారు. దీంతో భారత్కు ఓపెనర్ల నుంచి ఆశించిన భారీ ఇన్నింగ్స్ లభించింది. అయితే 140 పరుగుల వద్ద రోహిత్ భారీ షాట్కు ప్రయత్నించి కరీం జనత్ బౌలింగ్లో పెవిలియన్ చేరాడు. అనంతరం వెంటనే 147 పరుగుల వద్ద కేఎల్ రాహుల్ కూడా గుల్బదీన్ బౌలింగ్లో బౌల్డ్ అయ్యాడు. అనంతరం రిషబ్ పంత్ 27(13 బంతులు, 1 ఫోర్, 3 సిక్సులు), హర్దిక్ పాండ్యా 35(13 బంతులు, 4 ఫోర్లు, 2 సిక్సులు) క్రీజులోకి వచ్చి ధనాధన్ బ్యాటింగ్ చేసి, అర్ధ సెంచరీ భాగస్వామ్యాన్ని అందించారు. దీంతో భారత్ టీ20 ప్రపంచకప్లోనే తొలి సారి 200 మార్క్ను దాటిన టీంగా రికార్డులు సాధిచింది.

## పారా సీతమ్మ కు ఘన నివాళి



బోనకల్, నవంబర్03 ప్రజా పాలన ప్రతినిధి: బోనకల్ మండలంలోని ఆళ్ళపాడు గ్రామంలో బుధవారం పారా వెంకటమోహన్ రావు మాతృమూర్తి స్వర్గీయ పారా సీతమ్మ దశదిన కార్యక్రమానికి కాంగ్రెస్ ,టిడిపి నాయకులు హాజరై ఆమె చిత్ర పటానికి పూల మాలలు వేసి, ఘననివాళులు అర్పిం చారు . ఈ కార్యక్రమానికి జిల్లా కాంగ్రెస్ కమిటి అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్ మరియు మాజీ శాసనమండలి సభ్యులు పోట్ల నాగేశ్వరరావు, టీడీపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు వాసిరెడ్డి రామనాధం పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో వీరితో పాటు జిల్లా కాంగ్రెస్ అధికార ప్రతినిధి వేమిరెడ్డి శ్రీనివాసరెడ్డి, జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు దొబ్బల సౌజన్య ,జిల్లా కాంగ్రెస్ నాయకులు పైడిపల్లి కిషోర్ బాబు,టీడీపీ మండల అధ్యక్షుడు రావుట్ల సత్యనారాయణ,కర్నాటి కోటి, కందుల పాపారావు,ప్రేమ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## పాలమూరులో యదేచ్ఛగా క్యాట్ ఫిష్

మహబూబ్ నగర్, నవంబర్ 2, :నిషేధిత క్యాట్ఫిష్ సాగుపై టాస్క్ఫోర్స్ ఉక్కుపాదం మోపుతోంది. జోగులాంబ గద్వాల జిల్లాలో విచ్చలవిడిగా సాగవుతోన్న ఈ ప్రాణాంతక క్యాట్ఫిష్ చెరువులపై టాస్క్ఫోర్స్ బృందాలు కొరడా ఝుళిపిస్తున్నాయి. ఇన్నాళ్లూ అటువైపు కన్నెత్తి చూడని సంబంధిత అధికారుల తీరుపై విమర్శలు వ్యక్తమవుతోన్న నేపథ్యంలో నేరుగా రంగంలో దిగిన జిల్లా ఇన్చార్జి ఎస్పీ అపూర్వరావు పోలీసులు, రెవెన్యూ, మత్స్యశాఖ సిబ్బందితో టాస్క్ఫోర్స్ బృందాన్ని ఏర్పాటు చేశారు. దీంతో రంగంలో దిగిన టాస్క్ఫోర్స్ సిబ్బంది గద్వాల నియోజకవర్గ పరిధిలోని ధరూర్, అలంపూర్ నియోజకవర్గ పరిధిలోని ఇటిక్యాల, అయిజ మండలాల్లో సాగవుతోన్న క్యాట్ఫిష్ చెరువులపై దాడులు నిర్వహించారు. సుమారు 2 క్వింటాళ్ల క్యాట్ఫిష్ చేపపిల్లలను గుర్తించి.. వాటిని రసాయనాలతో చంపేశారు. తర్వాత భూమిలో పాతిపెట్టారు.దీంతో ఇన్నాళ్లూ యథేచ్ఛగా సాగు చేస్తున్న క్యాట్ఫిష్ నిర్వాహకుల్లో ఒక్కసారిగా అలజడి రేగింది. ఇప్పటికే తాము సాగు చేస్తోన్న చేపలు టాస్క్ఫోర్స్ కంటబడకుండా వాటిని రక్షించే పనిలో పడ్డారు. తక్కువ పెట్టుబడితో ఎక్కువ లాభాలు కలిగిన సాగు కావడంతో వాటిని కాపాడుకునేందుకురాజకీయ నేతలనూ ఆశ్రయిస్తున్నట్లు సమాచారం.కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నిషేధించిన క్యాట్ఫిష్ జిల్లాలో ఇంత పెద్ద మొత్తంలో సాగవుతున్నా మత్స్యశాఖఅధికారుల దృష్టికి రాకపోవడం గమ నార్హం. తాజాగా టాస్క్ఫోర్స్దాడులు గద్వాలలో చర్చనీయాంశంగా మారాయి. అక్కడా అత్యధిక సాగు.. నిషేధిత క్యాట్ఫిష్ సాగు ఉమ్మడి జిల్లా పరిధిలోని జోగులాంబ గద్వాల, నారాయణపేట, వనపర్తి జిల్లాల్లో జోరుగా సాగుతోంది. సాగు దారులు ఎవరికీ అంతుపట్టకుండా గ్రామ శివారులో ఉన్న భూముల్లో క్యాట్ఫిష్ను పెద్ద మొత్తంలో సాగు చేస్తున్నారు.ముఖ్యంగా గద్వాల మండలం బీరెల్లి, లత్తిపురం, అనంతపురం, అయిజ మండలంచిన్నతండ్రాపాడ్, ధరూర్ మండలం ఉప్పేర్, గార్లపాడు, ఖమ్మంపాడు, నందిమల్ల, పెబ్బేరు, రంగాపూర్, ఇటిక్యాల మండలం ఆర్ గార్లపాడు, యుక్తాపూర్, తిమ్మపురం, కొండేర్, జింకలపల్లి తదితర ప్రాంతాల్లో ఈ ప్రాణాంతక చేపలు భారీ మొత్తంలో సాగవుతున్నాయి. ఆయా ప్రాంతాల్లో భూములను లీజుకు తీసుకున్న కొందరు అక్రమార్కులు వాటిలో క్యాట్ఫిష్ను దశాబ్దకాలంగా సాగు చేస్తున్నారు.ప్రజల ప్రాణాలతో పాటు పర్యావరణ ముప్పునకు కారకమైన ఈ చేపలను సాగు చేసి.. కర్ణాటక, మహారాష్ట్ర, కేరళ రాష్ట్రాల్లో విక్రయిస్తూ లక్షలాది రూపాయలు సంపాదిస్తున్నారు. అయితే ఇటిక్యాల, ధరూర్ మండలంలో భారీ మొత్తంలో సాగవుతున్న పలు క్యాట్ఫిష్ చెరువులపై టాస్క్ఫోర్స్ బృందాలు దృష్టి సారిస్తాయా? లేదా? అనే చర్చ అప్పుడే మొదలైంది. ఉమ్మడి జిల్లాలోని ఎన్నో ప్రాంతాల్లో పెద్ద మొత్తంలో నిషేధిత క్యాట్ఫిష్ సాగు అవుతున్నా.. ఆయా చెరువుల నిర్వాహకులు మాత్రం తెలంగాణేతరులే కావడం గమనార్హం.

## ఈటెల రాజేందర్ గెలుపును పురస్కరించుకొని గచ్చిబౌలి డివిజన్ లో సంబరాలు



శేరిలింగంపల్లి, ప్రజాపాలన ప్రతినిధి : హుజురాబాద్ ఉప ఎన్నికలో బీజేపీ ఎమ్మెల్యే అభ్యర్థి ఈటెల రాజేందర్ గెలుపును పురస్కరించుకొని గచ్చిబౌలి కార్పొరేటర్ కార్యాలయంలో గచ్చిబౌలి డివిజన్ కార్పొరేటర్ వి.గంగాధర్ రెడ్డి అధ్వర్యంలో బిజెపి నాయకులు, కార్యకర్తలు తో పాల్గొని ఘనంగా బాణాసంచాలు కాల్చి సంబరాలు నిర్వహించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ వి.గంగాధర్ రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో సీఎం కెసిఆర్ నియంత పాలనను ప్రజలు అణగదొక్కేందుకు కంకణం కట్టుకున్నారని విమర్శించారు . హుజురాబాద్ ప్రజలు సీఎం కెసిఆర్ కి తగిన బుద్ధి చెప్పి బిజెపి అభ్యర్థి ఈటెల రాజేందర్ గెలుపుకు కృషి చేశారని సంతోషం వ్యక్తం చేశారు. ఇప్పటికైనా సీఎం కేసీఆర్ సోయి తెచ్చుకొని అన్ని వర్గాల ప్రజల సంక్షేమానికి కృషి చేయాలని కోరారు. వచ్చే ఎన్నికలలో బీజేపీ తప్పకుండా అధికారంలోకి వస్తుందని కార్పొరేటర్ తెలిపారు. బెదిరింపులు, అబద్ధపు హామీలతో గెలవలేరని ఇప్పటికైనా తెరాస గుర్తించాలని కార్పొరేటర్ అన్ని అన్నారు. ఈటెల రాజేందర్ గారు %మీరూ% గా ఏడోసారి గెలుపొందారు అన్ని అన్నారు. సిట్టింగ్ స్థానంలో మరోసారి విజయబావుటా ఎగురవేసి సత్తా చాటారు. అధికార పార్టీని ఢీ కొట్టిన ఈటల రాజేందర్. కాషాయం కండువాతో శాసనసభలో అడుగుపెట్టనున్నారు. రఘునందన్ గారి గెలుపుతో ప్రారంభమైన బీజేపీ ప్రభంజనం ఈటెల గారి గెలుపుతో దూసుకుపోతూ రాబోయే అసెంబ్లీ ఎన్నికల్లో అధికారంలోకి రావడంతో ముగుస్తుందని కార్యకర్తలు ఇదే స్ఫూర్తితో పనిచేయాలన్నారు. రాబోయే రోజుల్లో బిజెపి మరింత సత్తా చాటనున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు, వివిధ మోర్చా నాయకులు, అభిమానులు, కార్యకర్తలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

## ధాన్యం కొనుగోలు కేంద్రాలను వెంటనే ప్రారంభించాలి



యాదాద్రి నవంబర్ 3 వలిగొండ ప్రజా పాలన ప్రతినిధి :గత నెల రోజుల క్రితం మార్కెట్లలో రైతులు పోసిన ధాన్యాన్ని ప్రభుత్వం కొనుగోలు చేసే విషయంలో నిర్లక్ష్యం వహించడం మానుకొని వెంటనే ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించాలని అకాల వర్షాల వల్ల తడిసిన ధాన్యాన్ని ఎ గ్రేడు కిందనే కొనుగోలు చేయాలని జెడ్పిటిసి వాకిటి పద్మ అనంతరెడ్డి లు డిమాండ్ చేశారు.బుధవారం మండల పరిధిలోని అరూర్ గ్రామంలో పిఏసిఎస్ ఆధ్వర్యంలో శ్రీరాముని బండ కొనుగోలు కేంద్రాన్ని సందర్శించడం జరిగింది.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతులు ధాన్యాన్ని మార్కెట్లో పోసి నెల రోజులు గడుస్తున్నా ప్రభుత్వం కొనుగోలు ప్రారంభించక పోవడం వల్ల అనేకమంది రైతులు తీవ్రమైన ఇబ్బందులు పడుతున్నారని,ఇప్పటికే నెల రోజులు గడ్డవడంతో దాన్యంపై కప్పిన పట్టాల కిరాయిలు రైతులపై అదనపు అధికభారం పడుతుందన్నారు. మరొకవైపు నిన్న రాత్రి కురిసిన అకాల వర్షం వల్ల ధాన్యం మొత్తం తడిసి ముద్దయిందన్నారు.దీనివల్ల మొలకెత్తదానికి అవకాశం ఉందని ప్రభుత్వం వెంటనే కొనుగోలు ప్రారంభించాలని, కొనుగోలు చేసే తేదీని వెంటనే ప్రకటించాలని, మరొకవైపు ప్రభుత్వం జిల్లా అధికారులు వరి పంట వేయవద్దని చెప్పడం సరైనది కాదని వెంటనే దాన్ని ఉపసంహరించుకోవాలని వరి పండే పంట పొలాల్లో వరి కాకుండా వేరే ఇతర వాణిజ్య పంటలు ఎలా పండిస్తారని,ప్రభుత్వం రైతుల పట్ల అనుసరిస్తున్న వైఖరి సరైనది కాదని వెంటనే దాన్ని ఉపసంహరించుకోవాలని తడిసిన ధాన్యాన్ని ఏ గ్రేడ్ కిందనే కొనుగోలు చేయాలని ధాన్యం కొనుగోళ్లు సత్వరమే ప్రారంభించాలని లేనిచో ధర్నాలు రాస్తారోకోలు చేస్తామని అన్నారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ సుక్క ముత్యాలు,పిఏసిఎస్ డైరెక్టర్ ఆవుల స్వామి, కాంగ్రెస్ పార్టీ నాయకులు జింకల దానయ్య,బుర్రా నరసింహ,రామసొక్కమ్,కొమురయ్య, భాస్కర్,స్వామి, కిష్టయ్య,నాగార్జున్,యాదయ్య,కొండల్, యువకులు నరేష్, రాజు,జగన్,శ్రవణ్, గణేష్,రైతులు తదితరులు పాల్గొన్నారు.

## బోనకల్ నూతన ఎస్ఐగా తేజావత్ కవిత



బోనకల్లు ,నవంబర్ 3 ప్రజా పాలన ప్రతినిధి: బోనకల్ నూతన ఎస్ఐగా బాధ్యతలు చేపట్టనున్న తేజావత్ కవిత, బోనకల్ లో ప్రస్తుతం ఎస్సైగా పనిచేస్తున్న బల్గూరి కొండలరావు బదిలీపై వి ఎం బంజరకు వెళ్లనున్నారు. వి ఎం బంజర లో ట్రైనీ ఎస్సైగా పనిచేస్తున్న తేజావత్ కవితకు బోనకల్ ఎస్సైగా పోలీస్ శాఖ వారు స్థానం కల్పించారు . త్వరలోనే బోనకల్లు నూతన ఎస్ఐగా బాధ్యతలు చేపట్టనున్నారు. అనంతరం నూతన ఎస్ఐగా బోనకల్ కు బాధ్యతలు చేపట్టనున్న కవితకు బోనకల్ మండల ప్రజా ప్రతినిధులు అధికారులు మరియు బోనకల్ పోలీస్ శాఖ సిబ్బంది అభినందనలు తెలిపారు.

## భారత్ బయోటెక్ కొవాగ్జిన్ కి.. డబ్ల్యూహెచ్ఓ గుర్తింపు

(మొదటి పేజీ తరువాయి)

తుది దశలో ఉన్నట్టు డబ్ల్యూహెచ్ఓ వర్గాలు చెప్పాయి.. కొవాగ్జిన్ టీకా యొక్క అత్యవసర వినియోగ జాబితా కోసం తుది "రిస్క్-బెనిఫిట్ అసెస్మెంట్" నిర్వహించడానికి డబ్ల్యూహెచ్ఓ సాంకేతిక సలహా బృందం నవంబర్ 3వ తేదీన సమావేశం అయింది. మొత్తంగా కొవాగ్జిన్ కి డబ్ల్యూహెచ్ఓ గుర్తింపు లభించింది.

# రాష్ట్రానికి రెయిన్ అలర్ట్



హైదరాబాద్, నవంబర్3 (ప్రజాపాలన ప్రతినిధి) :రాష్ట్రానికి వాతావరణ శాఖ రెయిన్ అలర్ట్ ఇచ్చింది. బుధవారం అక్కడక్కడ భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని అధికారులు తెలిపారు. ముఖ్యంగా హైదరాబాద్ నగరంతో పాటు దక్షిణ తెలంగాణ జిల్లాల్లో వర్షాలు పడతాయని అధికారులు హెచ్చరించారు. రాష్ట్రంలో తూర్పు నుంచి గాలులు బలంగా వీస్తున్నట్లు తెలిపారు.మరోవైపు భారీ వర్షాల అలర్ట్?తో అన్నదాతలు ఆందోళన చెందుతున్నారు. ఇప్పటికే రైతులు వడ్లను కల్లాల్లో ఆరబోశారు. అటు ఐకేపీ సెంటర్లలోనూ వడ్లు ఎండబోసి ఎప్పుడు కొంటారా అని ఎదురుచూస్తున్నారు. అయితే వర్షం పడితే కల్లాల్లో ఆరబోసిన ధాన్యం పరిస్థితి ఏంటని రైతులు ఆందోళన చెందుతున్నారు.

## అభివృధి పనులు నాణ్యతతో పూర్తి చేసేలా చర్యలు తీసుకుంటాం



శేరిలింగంపల్లి, ప్రజాపాలన ప్రతినిధి : మాదాపూర్/ హాఫీజ్ పేట్ డివిజన్ పరిధిలో అనేక చోట్లా నూతనంగా చేపట్టిన ఓపెన్ నాల పనులను నాణ్యతతో పూర్తి చేసేలా చర్యలు తీసుకుంటమని మాదాపూర్ డివిజన్ కార్పొరేటర్ వి.జగదీశ్వర గౌడ్ తెలిపారు. బుధవారం నాడు ఆదిత్య నగర్ బస్తీలో నిర్మించిన ఓపెన్ నాలపై చేపట్టాల్సిన స్లాబ్ పనులను బస్తి నాయకులతో కలిసి కార్పొరేటర్ పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఆదిత్య నగర్ టీఆర్ఎస్ బస్తి అధ్యక్షులు మునాఫ్ ఖాన్,మైనారిటీ నాయకులు లియకథ, సలీం, షోయబ్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు సన్మానం



మధిర నవంబర్3 (ప్రజాపాలన ప్రతినిధి) : మధిర మండలం సిరిపురం గ్రామానికి చెందిన ఆర్ఎంపి వైద్యులు అప్పారావు కూతురు కంటసాని హర్షిని ఇటీవలే విడుదల అయిన నీట్ ఫలితాల్లో మంచి ర్యాంక్ సంపాదించి ఎంబీబీఎస్ లో ఉచిత సీట్ రాగా, వారి కొడుకు కంటసాని పవన్ ఎంబిబిఎస్ చదువుతున్న సందర్భంగా వారిరువురిని ఈ రోజు టీఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు డా.కోట రాంబాబు వారి సతీమణి డా. అరుణకుమారి ఘనంగా సన్మానించారు..... తమ పిల్లల్ని ఉన్నత చదువులు చదివిస్తున్న కంటసాని అప్పారావు గారిని వారి సతీమణిని ఘనంగా అభినందించారు.ఈ కార్యక్రమంలో లక్ష్మారెడ్డి , వెంకయ్య తదితరులు పాల్గొన్నారు....

## తహసీల్దార్ ను కలిసి మెమోరండం అందజేశారు



ఇబ్రహీంపట్నం నవంబర్3 (ప్రజాపాలన ప్రతినిధి) :అబ్దుల్లాపూర్ మెట్టు మండలం, తట్టిఅన్నారం గ్రామంలో సర్వే నెంబర్ 127/2, 127/3 ప్రభుత్వ భూమిలో కొంతమంది అక్రమ దారుల కట్టడాలను కూల్చివేయాలని బుదవారం రోజు సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో గ్రామ ప్రజలతో తహిశీల్దార్ వెంకటేశ్వర్లును కలిసి మెమోరండం ఇవ్వడం జరిగింది, ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ మండల కార్యదర్శి ఈ నరసింహ మాట్లాడుతూ భూమి సర్వే చేసేంతవరకు ఎటువంటి కట్టడాలు కట్టకుండా చూడాలని ప్రభుత్వం చొరవ తీసుకోవాలని ఆయన కోరారు.

## దీపావళి ప్రజల జీవితాల్లో వెలుగులు నింపాలి



వికారాబాద్ బ్యూరో 0 3 నవంబర్ ప్రజా పాలన : ప్రజలందరికీ విద్యా శాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డి దీపావళి పర్వదిన శుభాకాంక్షలు తెలిపారు. చీకటిని పారద్రోలి వెలుగునిచ్చే దీపావళి పర్వదినం ప్రజలందరి జీవితాల్లో కొత్త వెలుగులు నింపాలని ఆకాంక్షించారు. ఈ పర్వదినాన్ని వేడుకగా ఆనందోత్సాహాలతో జరుపుకోవాలని, చిన్నపిల్లలు బాణాసంచా కాల్చే సమయంలో జాగ్రత్తలు తీసుకోవాలని తల్లిదండ్రులకు సూచించారు. ఆ లక్ష్మీ అనుగ్రహముతో అందరికి శుభం చేకూరాలని సుఖసంతోషాలతో ఉండాలని కోరుకున్నారు.

## సిపిఐ గ్రామ నాయకులు అచ్చయ్య మృతి



బోనకల్, నవంబర్ 3 ప్రజా పాలన ప్రతినిధి: మండలంలోని కలకోట గ్రామానికి చెందిన సీపీఐ గ్రామ నాయకులు యంగల అచ్చయ్య(80)అనారోగ్యంతో బుధవారం మృతి చెందారు. మృతదేహాన్ని సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు భాగం హేమంతరావు, జిల్లా కార్యదర్శి పోటు ప్రసాద్ లు సందర్శించి పూలమాలవేసి నివాళు లర్పించారు. మృతునికి ఇద్దరు కుమారులు ఇద్దరు కుమార్తెలు ఉన్నారు. అనంతరం పారా శేషమ్మ సంస్మరణ సభలో పాల్గొన్న సిపిఐ నాయకులు అనంతరం ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన సిపిఐ నాయకురాలు పారా శేషమ్మ (73) సంస్మరణ సభలో పాల్గొని ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. వారి వెంట నివాళులర్పించిన వారిలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు తోట రామాంజనేయులు, మండల కార్యదర్శి ఆనందరావు ,నాయకులు బొమ్మినేని హనుమంతరావు, జక్కా నాగభూషణం, న్యాయవాది వెంకట్రావు, మాతంగి శ్రీను, బలుగురి అచ్చయ్య, యంగల కేళి తదితరులు ఉన్నారు.

## కళ్యాణ లక్ష్మి చెక్కుల పంపిణీ



యాదాద్రి నవంబర్ 3 వలిగొండ ప్రజా పాలన ప్రతినిది పేదింటి ఆడ పడుచులకు కళ్యాణలక్ష్మి పథకం ఒక వరం లాంటిదని స్థానిక శాసన సభ్యులు పైళ్ల శేఖర్ రెడ్డి అన్నారు.బుధవారం మండల కేంద్రంలోని తహశీల్దార్ కార్యాలయం ఆవరణలో ఆయన మండలంలోని వివిధ గ్రామాల లబ్ధిదారులకు మంజూరైన 58 చెక్కులను,వాటితో పాటు ఆయన స్వంత నిధులతో నూతన దంపతులకు పట్టు వస్త్రాలను అందించి మాట్లాడుతూ పేద ప్రజల అభివృద్ధి కొరకు సీఎం కేసిఆర్ అనేక సంక్షేమ కార్యక్రమాలను రూపొందించి అమలు పరుస్తున్నారని,అందులో కళ్యాణలక్ష్మి పథకం ద్వారా పేదింటి ఆడ పడుచులకు ఒక మేనమామలాగా ఆర్థికంగా చేయూతనిస్తూ కళ్యాణలక్ష్మి పథకాన్ని అమలు పరుస్తున్నారని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో ఎంపిపి నూతి రమేష్ రాజ్,జెడ్పిటిసి వాకిటి పద్మా అనంతరెడ్డి,వైఎస్ ఎంపిపి బాతరాజు ఉమా బాల్ నర్సింహ,స్థానిక సర్పంచ్ బొల్ల లలితా శ్రీనివాస్,ఎంపిటిసిలు పలుసం రమేష్,కుందారపు యశోదా కొమురయ్య,పల్లెర్ల భాగ్యమ్మ రాజు,మార్కెట్ కమిటీ చైర్మన్ కూనపురి కవిత రాములు,రైతు సమన్వయ సమితి కో కన్వీనర్ పనుమటి మమత నరేందర్ రెడ్డి,మత్స్యగిరి గుట్ట చైర్మన్ ముద్దసాని కిరణ్ రెడ్డి,తహశీల్దార్ నాగలక్ష్మి,టీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు తుమ్మల వెంకట్ రెడ్డి,ప్రధాన కార్యదర్శులు మామిడ్ల రత్నయ్య,అయిటిపాముల రవీంద్ర,వివిధ గ్రామాల సర్పంచులు,ఎంపిటిసిలు తదితరులు పాల్గొన్నారు.

# ధాన్యం కొనుగోళ్లలో తెలంగాణ రాష్ట్రం దేశానికే తలమానికం: జిల్లా అదనపు కలెక్టర్ మోతిలాల్



వికారాబాద్ బ్యూరో 0 3 నవంబర్ ప్రజా పాలన : ధాన్యం కొనుగోళ్ల లో తెలంగాణ రాష్ట్రం దేశానికే తలమానికంగా నిలిచిందని, రైతును రాజుగా చేయాలనే దృఢ సంకల్పంతో ప్రభుత్వం ద్వారా రైతులు పండించిన వరి ధాన్యాన్ని గిట్టుబాటు ధరకు కొనుగోలు చేయడం జరుగుతుందని జిల్లా అదనపు కలెక్టర్ మోతిలాల్ తెలిపారు.బుధవారం కలెక్టర్ కార్యాలయంలోని తన ఛాంబర్లో వరి ధాన్యం కొనుగోలుపై పౌర సరఫరాల అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ, వరి ధాన్యం కనీస మద్దతు ధర క్వింటాలు కు గ్రేడ్ – ఎ రకానికి రూ. 1960/ –, సాధారణ రకానికి రూ. 1940/ – లభిస్తుందని తెలిపారు. ఇట్టి ధర లభించాలంటే రైతులు పలు జాగ్రత్తలు వహించాలన్నారు. ధాన్యం అమ్మకానికి తెచ్చే ముందు తాలు గింజలు, కల్తీ గింజలు, పొల్లు లేకుండా తెచ్చినట్లయితే ఆశించిన ధర లభిస్తుందన్నారు. తేమ శాంతం ఖచ్చితంగా 17 శాంతం లోపు ఉండేటట్లుగా చేసి మీ టోకెన్ ప్రకారం కేటాయించిన రోజు ధాన్యాన్ని కొనుగోలు కేంద్రానికి తీసుకొని రావాలన్నారు. ధాన్యం తూకం వేసిన తరువాత రైతులు విధిగా కొనుగోలు రశీదు పొందాలన్నారు. కొనుగోలు కేంద్రంలో ధాన్యం విక్రయించే సమయంలో మీ ఫోనుకు ఓటీపీ నెంబర్ కోసం తప్పక తమ ఫోన్ వెంట తీసుకరావాలని సూచించారు. రైతులు తమ ఫోన్ నెంబర్ను ఆధార్ నెంబర్ తో తప్పకుండా అనుసంధానం చేసుకోవాల న్నారు. ఆధార్ కార్డు, పట్టాదార్ పాస్ పుస్తకము, బ్యాంకు ఖాతా నెంబర్, జిల్లా కలెక్టర్ చే నియమించబడిన అధికారి ధ్రువీకరణ పత్రం తప్పక జతచేయాలనీ సూచించారు. బ్యాంకు ఖాతా పని చేస్తున్నట్లుగా బ్యాంకు అధికారుల నుండి ధ్రువీకరించుకోవాలని తెలిపారు. దళారులు, మధ్య వర్తులు ప్రలోభపెడితే సంబంధిత అధికారులకు వెంటనే తెలియ పర్చాలన్నారు. రైతులు తమ ధాన్యం అమ్ముకోవడంలో ఏదైనా సమస్యలు ఎదురైనట్లయితే సంబంధిత పౌర సరఫరాల అధికారులను, ఆర్డీఓ ను, తహసీల్దార్ ను వ్యవసాయ అధికారిని సంప్రదించాలని ఈ సందర్భంగా తెలియజేసినారు. ఈ కార్యక్రమంలో జిల్లా పౌర సరఫరాల అధికారి రాజేశ్వర్, పౌర సరఫరాల జిల్లా మేనేజర్ విమల తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వరి మద్దత్తు ధర తెలిపే పోస్టరు, కరపత్రాలను అదనపు కలెక్టర్ మోతిలాల్ విడుదల చేశారు.

## భగవద్గీత విశ్వానికి ఆదర్శం

**సామాజిక సేవ రత్న బేరి రామచందర్ యాదవ్**



శేరిలింగంపల్లి, ప్రజాపాలన ప్రతినిధి : గచ్చిబౌలి డివిజన్ నేతాజీ నగర్ కాలనీలో సామాజిక సేవ రత్న అవార్డు గ్రహీత భేరీ రామచందర్ యాదవ్ ఆధ్వర్యంలో భగవద్గీత విశ్వానికి ఆదర్శం ప్రతి ఒక్కరూ భగవద్గీత చదవాలి అని అన్నారు శ్రీ శ్రీ శ్రీ ఆచార్య ప్రబోధానంద యోగీశ్వరులు స్వామి వారి దివ్య ఆశీస్సులతో నేతాజీ నగర్ నివాసులు సామాజిక సేవ రత్న అవార్డు గ్రహీత బేరి రామచందర్ యాదవ్ త్రైత సిద్ధాంత భగవద్గీత తోపాటు 100 ఆధ్యాత్మిక గ్రంథాలు ఇవ్వడం జరిగింది. ఆయన దైవ జ్ఞానము గూర్చి వివరించగా ఎంతో శ్రద్ధగా విని, ప్రతి ఒక్కరు భగవద్గీత దైవ గ్రంథాన్ని చదివి దేవుని ధర్మాలు తెలుసుకుని ఆచరిస్తే సమాజంలో జరుగుతున్నటువంటి రుగ్మతలు తొలగిపోతాయన్నారు. మేము కూడా మా కాలనీ వాసులందరికీ భగవద్గీత జ్ఞాన ప్రచారము చేసి ప్రతి ఇంట్లో భగవద్గీత గ్రంథము ఉండేలా ఏర్పాటు చేస్తామని, భగవద్గీత జ్ఞాన ప్రచారంలో భాగంగా జరిగినటువంటి కార్యక్రమాలను ఈ మాధ్యమంలో ప్రసారం చేస్తానని హామీ ఇచ్చారు. గ్రంథాలలో ఉండేటటువంటి సమాచార వివరములు గూర్చి అడిగి తెలుసుకుని ఎంతో ఆనంద పడ్డరు త్రైత సిద్ధాంత జ్ఞానం అందరు కచ్చితంగా చదవండి అని చెప్పడం జరిగింది. ఇందూ జ్ఞాన వేదిక త్రైత సిద్ధాంతాన్ని ప్రచారం చేసే లక్ష్యంతో, త్రైత సిద్ధాంతకర్త ప్రబోధానంద రచనలు, ప్రసంగాలను వెలువరిస్తున్న ప్రచురణ సంస్థ. 2004లో ప్రబోధానంద ఈ సంస్థను ప్రారంభించాడు. ఇందూ జ్ఞాన వేదిక ప్రచారం చేస్తున్న త్రైత సిద్ధాంతం అనుసరించి భగవద్గీత గ్రంథాల్లోని ఆధ్యాత్మిక జ్ఞానం, మనుషులందరికీ మతాలతో ప్రసక్తి లేకుండా ఒకడే దేవుడనీ బోధిస్తుంది. ఇందు అనగా చంద్రుడు అనీ, చంద్రుడు జ్ఞానమునకు అధిపతి కాబట్టి, ఇందువులు అంటే జ్ఞానులు లేదా దైవ జ్ఞాన మార్గములో నడిచేవారు అని వీరి అభిప్రాయం. ఇందూజ్ఞానము అంటే దైవజ్ఞానము అని అర్థము. శ్రీశ్రీశ్రీ ఆచార్య ప్రబోధానంద యోగీశ్వరులు స్వామి వారు పూర్వకాలంలో మన పెద్దలు కృతయుగంలో నుంచి హిందూ సాంప్రదాయల గూర్చి పండగల రూపంలో, పద్యాల రూపంలో, సామెతల రూపంలో, పొడుపు కథల రూపంలో, కథల రూపంలో తెలిపారు. అలాంటి నిజమైన జ్ఞానము ఈనాడు మరుగున పడిపోయి ఉన్నది కాబట్టి అలాంటి సాంప్రదాయాలను మళ్లీ మన స్వామివారి వెలికితీసి గ్రంథాల రూపంలో మనకు అందజేయడం జరిగింది. కాబట్టి ఇలాంటి సాంప్రదాయాల గురించి ప్రతి ఒక్కరు తెలుసుకోవాలనే ఉద్దేశంతో ఇలా ప్రతి ఒక్కరికి గ్రంథాలను పరిచయం చేస్తూ అందరికీ అందజేయాలని ఉద్దేశ్యం చేత గ్రంథ ప్రచారము చేయడం జరుగుతుంది. పూర్వకాలం లో జ్ఞానులు మనకు తెలియ చేసినటువంటి హిందూ సంప్రదాయాలు మరుగున పడిపోయి ఉన్నాయి. కాబట్టి అలాంటి వాటిని వెలికి తీసి తెలియజేసారు.

## సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ చేసిన జడ్పీ చైర్మన్



బోనకల్, నవంబర్ 3 ప్రజా పాలన ప్రతినిధి: మండల పరిధిలోని రావినూతల గ్రామ సర్పంచ్ కొమ్మినేని ఉపేందర్ సిఫారసు మేరకు మంజూరైన సీఎంఆర్ఎఫ్ చెక్కులను ఖమ్మం ఎంపీ నామా నాగేశ్వరరావు క్యాంపు కార్యాలయంలో జిల్లా పరిషత్ చైర్మన్ లింగాల కమల్ రాజు చేతుల మీదుగా బుధవారం రోజున అందించడం జరిగినది. రావినూతల కు చెందిన సోమనబోయిన పిచ్చయ్య 60,000, నల్ల గొర్ల ఉమా 20,000 పొందూరు కృష్ణయ్య 60,000 షేక్ జాన్ బి 34,000,భూక్య శ్రీను 24,000, బానోతు జ్యోతి 18,500,సామల మల్లేశ్వరరావు15,000 ,వీరపనేని రామయ్య10,500 రూపాయలు విలువ గల చెక్కులు అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ మండల అధ్యక్షుడు చెబ్రోలు మల్లికార్జున్ రావు,మాజీ మండల అధ్యక్షుడు బంధం శ్రీనివాసరావు, రావినూతల గ్రామ సర్పంచ్ కొమ్మినేని ఉపేందర్ , తన్నీరు రవి, మండల ఎస్సీసెల్ అధ్యక్షులు మూడవత్ సైదా,పర్సగాని వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## మట్టి ప్రమిదలతో దీపావళి జరుపుకుందాం




మధిర నవంబర్ 3 ప్రజా పాలన ప్రతినిధి జీలుగుమడు %ణ్ఖీ×% గ్రామ కమిటీ ఆధ్వర్యంలో పర్యావరణాన్ని కాపాడుకోవాలని ఇతరులకు హాని చేయని శాస్త్రీయ దృక్పథంతో లిదీపావళి పండుగ శుభాకాంక్షలులి తెలియజేస్తూ గ్రామంలో ప్రచారం చేశారు. ఈ సందర్భంగా లిమద్దాల ప్రభాకర్లి మాట్లాడుతూ వాయు శబ్ద కాలుష్యాన్ని అరికట్టాలని దీపావళి పండుగ సందర్భంగా టపాసులు కాల్చడం తో వెలువడే విష రసాయనాల వల్ల వృద్ధులు చిన్నపిల్లలు గుండె జబ్బులు ఇతర వ్యాధులతో బాధపడుతున్న వ్యాధిగ్రస్తులు అనేక ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుందని అన్నారు అత్యంత విషపూరితమైన టపాసులు నైట్రోజన్ డయాక్సైడ్ సల్ఫర్ కార్బన్ సీసం మొదలగు ఇతర రసాయనాలు గాలిలో చేరి ఊపిరితిత్తుల, శ్వాసకోశ ,చర్మ సమస్యలకు దారితీస్తుందని కారోన మహమ్మారి విజృంభిస్తున్న తరుణంలో జాగ్రత్తగా ఉండాలని అన్నారు మనకే కాకుండా జంతువులు పక్షులు కూడా హానికరమని అన్నారు ఈ కార్యక్రమంలో లిదోర్నాల విజయ్ గోపి కిరణ్ రాజ్ కుమార్ రవిలి తదితరులు పాల్గొన్నారు

## జర్నలిస్ట్ కుటుంబానికి ఆర్థిక సహాయం



యాదాద్రి నవంబర్ 3 వలిగొండ ప్రజా పాలన ప్రతినిధి యాదాద్రి భువనగిరి జిల్లాలో సాక్షి టీవీ విలేకరిగా పనిచేస్తున్న గిరిబాబు ఇటీవల కరోనాతో మృతి చెందారు. మనసున్న మహారాజు ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డి వారి ఇంటికి వెళ్లి 2 లక్షల రూపాయల ఆర్థిక సహాయం చేస్తానని ఇచ్చిన మాట కోసం ఆడపిల్లల చదువు,వారి భవిష్యత్తు అవసరాల కోసం 2 లక్షలు చెక్కును బుధవారం గిరిబాబు భార్య మాధవి పిల్లలకు అందజేశారు.జర్నలిస్టులకు అన్ని రకాలుగా అండగా ఉంటానని ఎమ్మెల్యే అన్నారు.

## తుర్కపల్లి ప్రభుత్వ దవాఖానాలో కరోనా టీకా వేయకుండానే సర్టిఫికెట్



హైదరాబాద్ నవంబర్ 3 ప్రజాపాలన ప్రతినిధి: కోవిడ్-19 కరోనా వైరస్ మహమ్మారి బారినుండి ప్రజలను కాపాడుటకు దేశ వ్యాప్తంగా 18 సంవత్సరాలు పై బడిన వారికి టీకా ఇప్పించాలని ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా మహా యజ్ఞం చేపట్టినది.కొందరు క్రింది స్థాయి ఉద్యోగుల నిర్లక్ష్యం మూలంగా ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. కరోనా టీకా వేయకుండానే తీసుకున్నట్లు చరవాణ లకు సంక్షిప్త సమాచారం పంపిస్తున్నారు. టీకా వేయకుండానే వేసినట్లు సర్టిఫికెట్ పంపిస్తున్నారు.యాదాద్రి జిల్లా తుర్కపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఎప్రిల్ నెల 19 వ తారీఖున కోవిషీల్డు మొదటి టీకా ఏ.మాధవి అనే ఆరోగ్య కార్యకర్త వేసినట్టు సర్టిఫికెట్ పంపించారు. బ్యాచ్ నెంబరు-4121 %వీఖీ%016.అసలు సదరు వ్యక్తి టీకా తీసుకోలేదని వార్త కూడా ప్రచురించారు.తిరిగి నవంబర్ నెల 3వ తారీఖున కోవిషీల్డు రెండవ డోసు వేసినట్లు సంక్షిప్త సమాచారం చరవాణికి పంపించారని సమాచారం. తుర్కపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో పలువురికి టీకాలను వేయకుండానే వేసినట్లు సర్టిఫికెట్ పంపిస్తున్నారని పలువురు ప్రజలు కోరుకుంటున్నారు. ఇలాంటి అసత్య ప్రచారం విషయంలో జిల్లా కలెక్టర్ విచారణ జరిపి నిర్లక్ష్యం వహించిన వారిపై తగు చర్యలు తీసుకోవాలని పలువురు నాయకులు ప్రజాప్రతినిధులు వేడుకుంటున్నారు.



# ప్రజాపాలన

సంపాదకీయం

గురువారం 04, నవంబరు 2021


## ఎన్నికల ఫలితాలను నిర్దేశిస్తున్న మహిళా ఓటర్లు

గత కొద్ది సంవత్సరాలుగా భారత ఎన్నికల ప్రక్రియలో మహిళలు గణనీయమైన పాత్ర పోషిస్తున్నారు. ఎన్నికల్లో పెద్ద సంఖ్యలో పాల్గొనడమే కాదు. ఎన్నికల్లో పోటీ చేసేందుకు కూడా అధిక ఉత్సాహాన్ని చూపిస్తున్నారు. 1962 లోక్‌సభ ఎన్నికల్లో పురుషులు 62 శాతం మంది ఓటింగ్‌లో పాల్గొనగా...మహిళలు కేవలం 47 శాతం మంది మాత్రమే ఓటింగ్‌లో పాల్గొన్నారు. కానీ ఇటీవల కాలంలో ఈ ట్రెండ్ మారింది. 2014 నాటికి మహిళలు పురుషుల కన్నా కేవలం 1.5 శాతం తక్కువ మాత్రమే ఓటింగ్‌లో పాల్గొన్నారు. కానీ బీహార్, ఒడిశా లాంటి రాష్ట్రాల్లో మహిళలు భారీ సంఖ్యలో ఓటింగ్‌లో పాల్గొన్నారు. 2019 లోక్‌సభ ఎన్నికల్లో అయితే పురుషులను మించి మహిళలు అధిక సంఖ్యలో ఓటు హక్కు వినియోగించారు. 2014 నుంచి మహిళలు భారతదేశ ఎన్నికల్లో నిర్ణయాత్మకమైన పాత్ర పోషిస్తున్నారు. ఓటింగ్‌లో అధిక సంఖ్యలో పాల్గొనడమే కాదు ఓటు హక్కును కూడా స్వేచ్ఛగా వినియోగించుకుంటున్నారు. 2019 ఫిబ్రవరిలో లోక్‌నీతి, సెంటర్ ఫర్ ది స్టడీ ఆఫ్ డెవలపింగ్ సొసైటీస్ (సిఎస్‌డిఎస్) జంటగా మొదటిసారిగా ఓటు హక్కు వినియోగించుకుంటున్న ఐదు వేల మంది మహిళా ఓటర్లపై అధ్యయనం చేశారు. వారి నివేదిక ప్రకారం ప్రతి ఐదుగురిలో ముగ్గురు తాము ఓటు వేయడంలో కుటుంబ పెద్దల ప్రభావం ఏమీ లేదని, తన స్వంతంగా ఆలోచించి ఓటు వేస్తున్నామని చెప్పారు. ఈ సర్వే చేసిన వారిలో 70 శాతం మంది మహిళలు ఓటు వేసే విషయంలో తమ భర్తల ఇష్టంతో సంబంధం లేకుండా స్వేచ్ఛగా ఓటు వేశామని చెప్పారు. మగవాళ్ల మాదిరే ఆడవాళ్లు కూడా రాజకీయాల్లో సమర్ధవంతంగా రాణించగలరని 68 శాతం మంది మహిళలు అభిప్రాయపడ్డారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో రిజర్వేషన్ల కారణంగా మహిళలు పెద్ద సంఖ్యలో పోటీ చేస్తున్నారు. గెలిచిన వారిని చూసి స్ఫూర్తి పొంది ఇంకా ఎక్కువ మంది రాజకీయాల్లోకి రావడానికి ముందుకు వస్తున్నారు.భారత ఎన్నికల ప్రక్రియలో మహిళల చురుకైన పాత్రను గమనించిన కొన్ని రాజకీయ పార్టీలు వారిని కేంద్రంగా చేసుకొని సంక్షేమ పథకాలను ప్రకటిస్తున్నాయి. అమలు చేస్తున్నాయి. ఈ విధమైన పథకాలు అమలు చేసినందువల్లే 2019 ఢిల్లీ శాసనసభ ఎన్నికల్లో ఆప్ పార్టీ మహిళల ఓట్లను అధికంగా రాబట్టుకొని మళ్లీ విజయాన్ని సాధించింది. మహిళల్లో 60 శాతం మంది ఆప్‌కు అనుకూలంగా ఓటు చేయగా పురుషుల్లో 49 శాతం మంది మాత్రమే ఓటు వేశారు. అదే బిజెపి కి పురుష ఓటర్లలో 6 శాతం మంది అధికంగా ఓటు వేయగా, మహిళా ఓట్లలో ఆప్ బిజెపి కంటే 25 శాతం అధిక ఓట్లను పొందింది. దీంతో విజయం ఆప్‌ను వరించింది. 2020 ఎన్నికల్లో మహిళా సంక్షేమ పథకాలు అమలు చేసిన పార్టీలకే మహిళలు ఓట్లు వేశారు. పశ్చిమ బెంగాల్‌లో టిఎంసి ప్రభుత్వం అమలు చేసిన కన్యాశ్రీ పథకం ఎన్నికల్లో కీలక పాత్ర పోషించింది. అలాగే అసోమ్ లో గ్రామీణ మహిళల రుణాల రద్దు చేయడం బిజెపి విజయంలో కీలకపాత్ర పోషించింది. 2014 ఎన్నికల ఫలితాల్లో పురుషుల ఓటర్లలో ఎన్డీయేకు 19 శాతం అధికంగా రాగా, మహిళల ఓటర్లలో కేవలం తొమ్మిది శాతం మాత్రమే వచ్చింది. ఈ పరిస్థితిని గమనించిన నరేంద్రమోడీ ఆ తర్వాత వుచితంగా సిలిండర్ల పంపిణీ పథకాన్ని అమలు చేశారు. దీంతో 2019 లోక్‌సభ ఎన్నికల్లో బిజెపి మహిళల ఓటింగ్ కూడా పెరిగింది. అలాగే 2019 ఆంధ్రప్రదేశ్ ఎన్నికల్లో డ్వాక్రా సంఘాల మహిళలకు రుణాలు రద్దు చేస్తామన్న వైఎస్ జగన్ హామీ కూడా ఆ పార్టీకి విజయాన్ని చేకూర్చిపెట్టడడంలో కీలక పాత్ర పోషించింది.ప్రస్తుతం రానున్న అసెంబ్లీ ఎన్నికల్లోనూ మహిళా ఓటర్లపైనే అన్ని పార్టీలూ గురి పెడుతున్నాయి. ఇందులో ప్రియాంకా గాంధీ ఒక అడుగు ముందుకేసి ఉత్తరప్రదేశ్ ఎన్నికల్లో తమ పార్టీ తరపున 40 శాతం మంది మహిళలను పోటీకి నిలబెడతామని హామీనిచ్చింది. అంతేకాక విద్యార్థినులకు స్మార్ట్‌ఫోన్లు, యువతులకు స్కూటీలు ఉచితంగా ఇస్తామని ప్రకటించింది. కానీ గత ఎన్నికల్లో ఆ రాష్ట్రంలో 403 సీట్లకు గాను కాంగ్రెస్ పార్టీకి ఏడు సీట్లు మాత్రమే లభించాయి. ఓటింగ్ ఐదు శాతం మించలేదు. అట్టడుగు స్థాయిలో వున్న కాంగ్రెస్ పార్టీని ఉత్తరప్రదేశ్ మహిళలు ఎంతవరకు నమ్మి ఓట్లు వేస్తారో కొద్ది రోజుల్లో తేలనుంది.

## జులాయిలు వేరు, అభిమానులు వేరు!



భారత దేశపు జెర్సీ ధరించాలన్న ఒక్క కోరికతో జీవితంలో ఎన్నో త్యాగం చేసిన ఆటగాడు అభిమానుల ఇలాంటి ప్రవర్తనకు ఎంత బాధపడతాడో ఆలోచించండి. కానీ షమీ మనసు గట్టిదని నాకు తెలుసు. నా అనుభవాన్ని బట్టి అతనికి నేను చెప్పేదొక్కటే మన దేశంలో క్రికెటర్లను ఏ మినహాయింపులూ లేకుండా ప్రేమించే నిజమైన అభిమానుల సంఖ్యతో పోలిస్తే ఈ సోషల్ మీడియాలో ట్రోల్ చేసేవారు ఎంతోమంది ఉండరు. భారత పాకిస్థాన్‌ల మధ్య టీ20 వరల్డ్ కప్ ఆట జరిగి వారం గడిచింది. కానీ ఒక దృశ్యం నా మనసును అలాగే హత్తుకుపోయింది. ఉత్కంఠ భరితమైన ఈ ఆటలో ఒక సందర్భంలో విరాట్ కోహ్లీ ఆత్మీయంగా బాబర్ ఆజమ్‌తో కరచాలనం చేయటం, తర్వాత మరో పాకిస్థాన్ ఆటగాడు మొహమ్మద్ రిజ్వాన్‌ను ప్రోత్సహిస్తూ అతని తల నిమరడం నా మనసులో నిలిచిపోయింది. నేను ఆట ఆడే రోజుల్నీ, నాటి ఇండియాపాకిస్థాన్ ఆటల్నీ మళ్లీ గుర్తు తెచ్చింది. నా తొలి ఇండియాపాకిస్థాన్ మ్యాచ్ ఆడే సమయానికి నాకు నిండా 15ఏళ్లు లేవు. అది ఏజ్‌గ్రూప్ వరల్డ్ కప్ ఫైనల్. మేము కుర్రాళ్లమే కానీ మా మనసులు స్పష్టంగా ఉన్నాయి. మా దృష్టంతా ట్రోఫీ మీదే ఉంది తప్ప, మా ప్రత్యర్థుల జెర్సీ రంగు మీద గానీ, ఇరు దేశాల చరిత్ర మీద గానీ లేదు. అయితే, అది అన్ని ఆటల్లాంటి మామూలు ఆటే అని మాత్రం చెప్పను. అలాంటి పరిస్థితి అప్పుడూ లేదు, ఇప్పుడూ లేదు. ఒక కారణం అది వరల్డ్ కప్ మ్యాచ్ అవటం. రెండు క్రికెట్ పరంగా ఇరు దేశాల మధ్యా ఉన్న తీవ్రమైన పోటీ గురించి నాకు తెలుసు. అలాగని ఆ టైటిల్ పోరులో మా ప్రత్యర్థి పాకిస్థాన్ గాక ఆస్ట్రేలియా అయ్యుంటే మేం తక్కువ శ్రద్ధతో, తక్కువ ఉత్సాహంతో ఆడేవాళ్లమంటే ఒప్పుకోను. ఇండియా%పాకిస్థాన్‌ల మధ్య ఆట అంటే అభిమానులకు ఎంత ముఖ్యమో నాకు తెలుసు. కానీ అందరూ అర్థం చేసుకోవాల్సింది ఏమిటంటే ఒక ఆటగాడికి భారతదేశం తరఫున ఆడే ప్రతి ఆటా ముఖ్యమే. మూడురంగులను ధరించటం, మూడురంగుల జెండా తరఫున ఆడటం ఎప్పుడూ ఎంతో ముఖ్యమైన విషయమే. ఆ ఆట తర్వాత నేను మరో మూడు వరల్డ్ కప్స్ ఆడాను. 1998, 2000 సంవత్సరాల్లో రెండు అండర్-19 ఐసీసీ ఈవెంట్లలోను, తర్వాత 2003లో ఆస్ట్రేలియాలో జరిగిన వరల్డ్ కప్‌లోను నేను భారత దేశం తరఫున పాకిస్థాన్‌తో ఆడాను. ఆ కష్టమైన పరుగుల వేటలో మిడిల్ ఓవర్లలో సచిన్ అన్నతో నా భాగస్వామ్యం నాకు స్పష్టంగా గుర్తుంది. అది ఉత్కంఠభరితమైన ఆట, కానీ స్నేహపూర్వకమైన వాతావరణం మధ్య జరిగింది. ఆ మరుసటి ఏడాది, 2004లో, నేను మొదటిసారి పాకిస్థాన్ పర్యటనలో పాలుపంచుకొన్నాను. అది చారిత్రాత్మకమైన సిరీస్. ఎందుకంటే రెండు దేశాలూ చాలా ఏళ్ల తర్వాత కలిసి ఆడబోతున్నాయి. మా జట్టు సరిహద్దు దాటడాన్ని ప్రపంచమంతా వీక్షించింది. మన దేశానికి రాయబారులుగా ఆ దేశంలో అడుగుపెట్టాం. అప్పటి మన ప్రధానమంత్రి అటల్ బిహారీ వాజ్‌పేయి మాకు ఇచ్చిన సందేశం 'ఆటనూ గెలవండి, మనసులనూ గెలవండి' అని. ఇన్నేళ్ల తర్వాత కూడా క్రికెటర్లుగా మేము అదే సందేశానికి కట్టుబడి ఉన్నామని నేను నమ్ముతాను. క్రికెటర్ల తరాలు మారాయి, కానీ మేమంతా ఆటనే గాక, మనసులనూ గెలవటానికి శాయశక్తులా కృషి చేస్తూనే ఉన్నాం. విరాట్ కోహ్లీ ఈ అందమైన సంప్రదాయాన్నే కొనసాగిస్తున్నాడు. మా క్రికెటర్లు రెండు దేశాల మధ్య వారధిగా నిలవాలని వాజ్‌పేయి కోరుకున్నారు. మేమూ, మా తర్వాత ఆడినవారూ, అందరం దేశం తరఫున అదే చేశాం. పొరుగుదేశంతో సఖ్యతను ఆకాంక్షించే ఎవ్వరినీ మేము నిరాశపరచలేదు. పాకిస్థాన్‌లో నన్ను కలిసిన అక్కడి ప్రజలు భారత దేశం గురించి తెలుసుకోవాలనే కుతూహలంతో ఉండేవారు. భారతదేశంలో ఒక ముస్లింగా ఉండటం ఎలా ఉంటుంది? అని అడిగేవారు. నా జవాబు ఒక్కటే అండర్ 19 గెలుచుకున్న భారత జట్టుకు ?కెప్టెన్ నేను, భారత దేశానికి రాష్ట్రపతి ఏపీజే అబ్దుల్ కలాం, అనేవాడ్ని. వాళ్లు సంతోషంగా నవ్వేవారు. నేను వాళ్ల దేశం గురించి అడిగేవాడిని. జవాబులను బట్టి రెండు దేశాల మధ్య పెద్ద తేడా ఏం లేదని అనిపించేది. ఆహారపు అలవాట్లయినా, వస్త్రధారణ అయినా, భాష అయినా, హాస్యమైనా... ఏదో ఒక స్వల్ప భేదం మాత్రమే ఉండేది. దాని వల్ల నా పాకిస్థాన్ ప్రయాణం మరింత రసవత్తరంగా మారేది. ?ఈ నేపథ్యంలో ఇటీవల మాజీ ఆటగాళ్ల మధ్య జరుగుతున్న గొడవలనూ, సోషల్ మీడియాలో అభిమానుల దురుసుతనాన్నీ చూస్తే బాధ కలుగుతోంది. పాకిస్థాన్‌తో మ్యాచ్ అయిన తర్వాత మహమ్మద్ షమీని ఎలా ట్రోల్ చేస్తున్నారో చూస్తున్నాను. ఒక మ్యాచ్‌లో మన జట్టు భారీ తేడాతో ఓడిపోతే అభిమానుల్లో కలిగే కోపాన్ని అర్థం చేసుకునేంత అనుభవం నాకుంది. ఆ జట్టు పట్ల, అందులోని ఆటగాళ్ల పట్ల ఎంతో ఆశ పెట్టుకుంటారు గనక ఓడిపోయినప్పుడు ఆటగాళ్లను విమర్శించే హక్కూ అభిమానులకు ఉంటుంది. సున్నా స్కోరుకే అవుటయిన మన జట్టు బాట్స్‌మన్‌గానీ, అవతలి జట్టు బాట్స్‌మన్ చేత సిక్స్ కొట్టించుకున్న మన బౌలరుగానీ అది పాకిస్థాన్‌తో వరల్డ్ కప్ మ్యాచ్ కానీండి, అండర్ ఆర్మ్ గల్లీ క్రికెట్ కానీండి కోపాన్ని ఎదుర్కోక తప్పదు. కానీ మతాన్ని బట్టి ఒకరిని లక్ష్యంగా చేసుకుని దూషించటం, దేశం వదిలిపొమ్మనటం వాంఛనీయం కాదు, క్షమార్హం కాదు. భారత దేశపు జెర్సీ ధరించాలన్న ఒక్క కోరికతో జీవితంలో ఎన్నో త్యాగం చేసిన ఆటగాడు ఇలాంటి ప్రవర్తనకు ఎంత బాధపడతాడో ఆలోచించండి. కానీ షమీ మనసు గట్టిదని నాకు తెలుసు. నా అనుభవాన్ని బట్టి అతనికి నేను చెప్పేదొక్కటే మన దేశంలో క్రికెటర్లను ఏ మినహాయింపులూ లేకుండా ప్రేమించే నిజమైన అభిమానుల సంఖ్యతో పోలిస్తే ఈ సోషల్ మీడియాలో ట్రోల్ చేసేవారు ఎంతోమంది ఉండరు. నేను బల్లగుద్ది చెప్పగలను ఎంతో వైవిధ్యం నిండిన మన దేశంలో భిన్న మతాలు సఖ్యంగా కలిసి బతకవచ్చని నమ్మేవారు ఎంతోమంది ఉన్నారు. శాంతియుత సహజీవన మన్నది ఏమంత దురాశ కాదు. నా భార్య హిందువు. మా ఇంట్లో ఈద్, దీపావళి వేడుకలను కలిసి జరుపుకుంటాం. మా పిల్లలకు రెండు మతాల బోధనలనూ నేర్పిస్తాం.

## జి- 20 ప్రహసనం

గత వారాంతంలో రోమ్‌లో రెండు రోజుల పాటు జరిగిన జి20 సదస్సు ప్రహసనంగా మారింది. జి-7 కూటమికి కొనసాగింపులా ఉంది తప్ప ఇందులో కొత్తదనమేమీ కనిపించడంలేదు. అగ్రరాజ్యం బలహీనపడుతోందన్న సంకేతాలు వెలువడుతున్న తరుణంలో 'అమెరికా మళ్లీ వస్తోంది' అని చాటుకోవడంపైనే బైడెన్ ఎక్కువ దృష్టి పెట్టారు. నాలుగు మాసాల క్రితం జి-7, బ్రిటన్, ఇ.యు, రష్యా నేతలతో వరుస భేటీలు నిర్వహిస్తూ హడావుడి చేసిన అమెరికా అధ్యక్షుడు ఇప్పుడు రోమ్ లోను అటువంటి పటాటోపాన్నే ప్రదర్శించారు. కానీ, జి-20లో అమెరికా స్థానమేమిటో గ్రూప్ ఫోటోలో కుడివైపు ఒక మూలకు బైడెన్ నిలబడి ఉన్న చిత్రమే చెబుతోంది. కోవిడ్ మహమ్మారి నుంచి మానవాళిని కాపాడేందుకు వ్యాక్సిన్ల పంపిణీలో అసమానతల తొలగింపు, వాతావరణ మార్పులకు కారణమైన కర్బన ఉద్గారాల తగ్గింపు, ప్రపంచ ఆర్థిక వ్యవస్థ వృద్ధి, సుస్థిరతకు సంబంధించి జి-20 దేశాల తుది ప్రకటన నిస్సారంగా ఉంది. కోవిడ్ వ్యాక్సిన్లపై పేటెంట్ ఎత్తివేయాలన్న డిమాండ్‌ను రోమ్‌లో పలు దేశాలు లేవనెత్తగా బ్రిటన్, జర్మనీ దానిని అడ్డుకున్నాయి. కోవిడ్ మహమ్మారి ఇప్పటికే 50 లక్షల మందిని బలిగొంది. వేలాది మంది పిల్లలను అనాథలుగా మార్చింది. ఉపాధి కరువై కోట్లాది మంది వలసబాట పట్టారు. ఈ స్థితిలో వ్యాక్సిన్ అందరికీ అందుబాటులోకి తేవడానికి ప్రయత్నించాల్సిన జి20 ఆ బాధ్యతను నిర్వర్తించడంలో విఫలమైంది. ప్రపంచ జనాభాలో 62 శాతానికి ప్రాతినిధ్యం వహిస్తున్న జి-20 దేశాలు ప్రపంచంలో ఉత్పత్తి అయిన మొత్తం వ్యాక్సిన్లలో 82 శాతం తమ వద్దే అట్టిపెట్టుకున్నాయి. ఫలితంగా అల్పాదాయ దేశాల్లో 3.1 శాతం మంది ప్రజానీకానికి ఒక డోసు టీకా దొరకడమే గగనంగా మారింది. వ్యాక్సిన్ల పంపిణీలో అసమానతలకు స్వస్తి పలకాలని ప్రపంచ ఆరోగ్య సంస్థ (డబ్ల్యుహెచ్‌ఓ) చేసిన విజ్ఞప్తిని సైతం అవి బేఖాతరు చేశాయి. వ్యాక్సిన్లపై గుత్తాధిపత్యాన్ని బద్దలు కొట్టేందుకు పేటెంట్లను రద్దు చేయాలని ప్రపంచ వ్యాపితంగా వచ్చిన డిమాండ్‌ను కూడా పక్కన పెట్టాయి. వ్యాక్సిన్లపై పేటెంట్‌ను అడ్డుకోవడమంటే ప్రపంచ మానవాళి పట్ల తీవ్ర నేరానికి ఒడిగట్టడమే. కోవిడ్-19 లాక్‌డౌన్లు, ఆంక్షలతో మరింతగా కుదేలైన ఆర్థిక వ్యవస్థకు తిరిగి జవసత్వాలు కల్పించే నిర్దిష్ట ప్రణాళికను వెల్లడించడంలో విఫలమైంది. అంతర్జాతీయ పన్నుల వ్యవస్థ సంస్కరణలో భాగంగా కార్పొరేట్ సంస్థలపై 15 శాతం కనీస పన్ను విధించాలన్న జి-7 దేశాల ప్రతిపాదననే ఇది కూడా ఆమోదించింది.

## ప్రజాస్వామ్యాన్ని నొక్కివేస్తున్న నోట్లస్వామ్యం

అరబ్ దేశాలలో ప్రజాస్వామ్య విలువలు చాలాస్వల్పం. ఈజిప్టుతో సహా వివిధ అరబ్దేశాలలో ప్రజాస్వామ్యపాలనకోసం 2010లో యువజనుల వీరోచిత పోరాటాన్ని యావత్ ప్రపంచం ఆసక్తిగా గమనించింది. ప్రజలు ఎన్నుకున్నవారే అధికార పీఠంపై ఉండాలనే ప్రగాఢ ఆకాంక్షతో అరబ్ యువజనులు పోరాడారు, ప్రాణాలు అర్పించారు. కానీ క్రమేణా ప్రజాస్వామ్య యుగోదయంపై వారి ఆశలు ఆవిరైపోయాయి. తాము ఆసక్తి చూపిన, ఆకాంక్షించిన ప్రజాస్వామ్యం ఎంత దుర్భరంగా ఉంటుందో ఇరాక్‌లో అమెరికా పాలనతో అరబ్‌లకు తెలిసివచ్చింది. ఆ 'ప్రజాస్వామిక' పాలనను వారు అసహ్యించుకున్నారు. గత ఏడాది అమెరికా అధ్యక్ష ఎన్నికల సందర్భంగా చోటు చేసుకున్న జుగుప్సాకర పరిణామాల వల్ల కూడా ప్రజాస్వామ్యంపట్ల అరబ్‌లలో విరక్తి కలిగింది. ప్రజాస్వామ్యం లేకున్నా ధనిక అరబ్ దేశాలు, చైనా అందరికి సమానావకాశాలతో అభివృద్ధిలో ఎంత శరవేగంగా దూసుకెళ్తున్నాయో సగటు అరబ్‌లను ఆలోచింపచేస్తున్నాయి. బ్రిటన్‌లో 69శాతం, అమెరికాలో 59శాతం, ఫ్రాన్స్‌లో 58శాతంమంది ప్రజాస్వామ్య ప్రక్రియ ఆశించినవిధంగా కొనసాగడం లేదని అసంతృప్తి వ్యక్తం చేసినట్లుగా ఒక సర్వే వెల్లడించింది.రాజకీయ పక్షాల సంకుచిత విధానాల వల్ల భారత్‌లో ప్రజాస్వామ్యం ప్రస్తుతం బలహీనపడుతున్న మాట వాస్తవం. అయినా భారతీయ ప్రజాస్వామ్యం ఇప్పటికీ ప్రపంచంలోని అనేక దేశాలకు స్ఫూర్తిదాయకంగా ఉందన్నది కూడా యథార్థమే. కేవలం ఎన్నికలలో విజయం సాధించడం ద్వారా అధికార పీఠం దక్కించుకుని ప్రత్యర్థులను అణచి అస్మదీయులను అందలం ఎక్కించే మాధ్యమంగా భారతీయ ప్రజాస్వామ్యం మారుతుండడం ఆందోళన కలిగిస్తోంది. జిమ్మిక్కులు, బూటకపు వాగ్దానాలు, భావజాల భావోద్వేగాల వాతావరణంలో డబ్బులు వెదజల్లుతూ ఎన్నికలలో విజయం సాధించడమే రాజకీయ పార్టీల అంతిమ ధ్యేయమైపోయింది. ఫలితంగా




భారత్‌లో ప్రజాస్వామ్యం ధనస్వామ్యంగా వర్ధిల్లుతోంది! చట్టసభలు, న్యాయ వ్యవస్థ, కార్య నిర్వాహకవర్గం, పత్రికా స్వాతంత్ర్యం అనేవి ప్రజాస్వా మ్యానికి ఒకప్పుడు నాలుగు మూలస్తంభాలుగా ఉండేవి. ఇప్పుడు అవినీతి, అరాచకం, అక్రమాలు, -అబద్ధాలు, నగదు అనే నాలుగు అంశాల ప్రాతిపదికన ధనస్వామ్యం వర్ధిల్లుతోంది. ఈ ధనస్వామ్య రుగ్మత తెలుగు రాష్ట్రాలతో సహా దక్షిణ భారతావనిలోనే ఎక్కువగా ఉంది. నోటుకు ఓటు ఒక సంప్రదాయంగా మారుతోంది! ప్రజాస్వామ్యంలో అత్యంత కీలకమైన ఎన్నికల ప్రక్రియ ఇప్పుడుఒక సీజనల్ వ్యాపార నిర్వహణగా మారిపోవడం బాధను కలిగిస్తోంది. హుజురాబాద్ శాసన సభ ఉప ఎన్నికల ప్రచార సరళి అన్ని ప్రజాస్వామ్య సంప్రదాయాలను అపహాస్యం చేసింది. ఉభయ తెలుగు రాష్ట్రాలలోనే కాదు ప్రవాస భారతీయులలో కూడా ఈ ఉపఎన్నిక అత్యంత ఉత్కంఠ కలిగించింది. డబ్బు ప్రభావం గూర్చి డల్లాస్ మొదలు దుబాయి వరకు ప్రతి ఒక్క తెలుగు ప్రవాసుడు మరీ మరీ ఆరా తీశాడు. 1983 పెద్దపల్లి లోక్‌సభ నియోజకవర్గ ఉప ఎన్నికలో పోటీ చేసి గెలిచిన గొట్టె భూపతి పార్లమెంటులో ప్రప్రథమంగా తెలుగుదేశం పార్టీ వాణి వినిపించారు. తన తరపున హుజురాబాద్ శాసన సభ నియోజకవర్గంలో ప్రచారం చేసిన ఒగ్గు కథకుడు మిద్దె రాములుకు డబ్బులు ఆనాడుచెల్లించ లేకపోయారు. నాటి ఆ పరిస్థితులకు, ప్రతి అభ్యర్థి వందల కోట్లు గుమ్మరిస్తున్న నేటి పరిస్థితులకు మధ్య మన ప్రజాస్వామ్య 'పురోగమనాన్ని' బేరిజు వేసుకోవచ్చు. అప్పుడూ ఇప్పుడూ రాజకీయ అంశాలకు తోడుగా డబ్బు ప్రవాహం ఎన్నికలను ప్రభావితం చేస్తోందనేది ఒక వాస్తవం. ప్రజాస్వామ్యంలో ప్రజా బలానికి ఎన్నికలు ఒక ప్రమాణం. మరి ఎన్నికలలో ఓటుకు ధర నిర్ణయించి రాజకీయ పార్టీలు వ్యవహరిస్తున్నాయి. ప్రజలు కూడా దానికి తగినట్లుగా ఆర్థికలబ్ధిని ఆశిస్తున్నారు. మరి ప్రజాస్వామ్య స్ఫూర్తి బలహీనపడుతుందంటే బలహీనపడదా? ధన బలం ప్రధాన ప్రాతిపదికగా, అసత్య ప్రచారాల మధ్య ఎన్నికలు జరుగుతున్నప్పుడు అరబ్‌లు ప్రజాస్వామ్యం మీద ఆశలు వదులుకోవడం సబబే అనిపిస్తోంది.

# జంట కార్పొరేషన్ల వరద నీటి కష్టాలకు శాశ్వత పరిష్కారానికి 110 కోట్ల నిధులు విడుదల




మేడిపల్లి, నవంబర్3 (ప్రజాపాలన ప్రతినిధి) : రెండు సంవత్సరాల నుండి అతిభారీ వర్షాలు కురవడడంతో పీర్జాదిగూడ, బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని చాలా డివిజన్లోని కాలనీలు పూర్తిగా జలమయమయ్యాయి. చాలా రోజుల వరకు నిత్యం వరదలు పారడంతో వేల కుటుంబాలు ఇబ్బందులు పడ్డారు. అప్పట్లో రాష్ట్ర ఐటీ %డ% మున్సిపల్ శాఖ మంత్రివర్యులు కేటీఆర్ పీర్జాదిగూడ, బోడుప్పల్ సందర్శించి వరుదలలో తిరిగి బాధితులను ఓదార్చి ఇట్టి వరద సమస్యకు శాశ్వత పరిష్కారం చేస్తానని హామీ ఇచ్చినారు. మంత్రివర్యులు కేటీఆర్ హామీ, మంత్రి మల్లారెడ్డి ప్రోత్సహంతో జంట కార్పొరేషన్ల మేయర్లు జక్క వెంకట్ రెడ్డి, సామల బుచ్చిరెడ్డి వరుదలపై డిజిటల్ సర్వే చేయించి డిపిఆర్ (డీటెయిల్ ప్రాజెక్ట్ రిపోర్ట్) అంచనా రూ?? 110 కోట్లతో ప్రభుత్వానికి సమర్పించారు. వరదలతో కాలనీలు నీటమునిగి జంట కార్పొరేషన్లు ప్రజలు భారీ ఆస్థి నష్టాన్ని ఎదుర్కొన్నారు. ఈ వరద కష్టాలకు శాశ్వత పరిష్కారం కొరకై గత కొద్ది నెలలుగా పీర్జాదిగూడ, బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ మేయర్లు, డిప్యూటీ మేయర్లు, మరియు పాలకవర్గం ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి ప్రాజెక్టు మంజూరు అయ్యేందుకు ఎంతో కృషి చేశారు. ఈ ప్రాజెక్టు మంజూరు అవ్వడానికి ఎంతో కృషి చేసిన మంత్రివర్యులు చామకూర మల్లారెడ్డి పీర్జాదిగూడ మున్సిపల్ కార్పోరేషన్ కార్యాలయానికి విచ్చేసి స్వయంగా అట్టి ప్రభుత్వ సాంక్షన్ ప్రతులను పీర్జాదిగూడ %డ% బోడుప్పల్ జంట కార్పొరేషన్ల మేయర్లు, డిప్యూటీ మేయర్లు, పాలకవర్గానికి అందించారు. అనంతరం అక్కడే ఏర్పాటు చేసిన పాలాభిషేకం కార్యక్రమంలో పాల్గొని కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. అనంతరం మేయర్ జక్క వెంకట్ రెడ్డి మాట్లాడుతూ మాకు ఒక్క రోజు ముందే దీపావళి పండుగ వచ్చిందని, ఈ స్ట్రామ్ వాటర్ డ్రైన్ పట్టుబట్టి సాంక్షన్ అయ్యేంతవరకు నిర్విరామంగా కృషి చేసిన మంత్రి మల్లారెడ్డికి ధన్యవాదాలు తెలిపారు. ఎల్లవేళలా మీకు ఋణపడి ఉంటామని మరియు వరద కష్టాలను తీర్చే ఉద్దేశంతో జీవో జారీ చేసిన సీఎం కేసీఆర్ మరియు కేటీఆర్ కు పీర్జాదిగూడ మరియు బోడుప్పల్ పాలకవర్గం మరియు ప్రజల తరుపున ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పీర్జాదిగూడ మేయర్ జక్క వెంకట్ రెడ్డి, బోడుప్పల్ మేయర్ సామల బుచ్చి రెడ్డి,డిప్యూటీ మేయర్లు కుర్ర శివ కుమార్ గౌడ్, కొత్త లక్ష్మి రవి గౌడ్, కమిషనర్లు పి.రామకృష్ణారావు, శ్రీనివాస్, జంట కార్పొరేషన్ల కార్పొరేటర్లు, కో-ఆప్షన్ సభ్యులు, పట్టణ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## నవాబ్ పేట్ మండల కేంద్రంలో ఇండియా వన్ ఎటిఎం కేంద్రం

### రాష్ట్ర బీసీ కమిషన్ సభ్యులు నూలి శుభప్రద్ పటేల్



వికారాబాద్ బ్యూరో 0 3 నవంబర్ ప్రజా పాలన : నవాబ్పేట్ మండల కేంద్రంలో ఇండియా వన్ ఎటిఎం కేంద్రాన్ని ప్రారంభించామని రాష్ట్ర బీసీ కమిషన్ సభ్యులు నూలి శుభప్రద్ పటేల్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నవాబ్ పెట్ మండల నివాసి గుండాల ప్రభాకర్ రెడ్డి ఏర్పాటు చేసిన నూతన ఎటిఎం కేంద్రాన్ని ప్రారంభించడం అభినందనీయమని కొనియాడారు. యువకులు స్వయం ఉపాధి రంగాన్ని ఎంచుకోవడం శుభపరిణామని పేర్కొన్నారు. యువకులు వారికి తెలిసిన రంగాలలో స్వయం ఉపాధి పొందాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో నవాబ్ పేట్ మండల పిఏసిస్ చైర్మన్ పోలీస్ రాంరెడ్డి, వికారాబాద్ మున్సిపల్ 22వ వార్డు కౌన్సిలర్ నూలి సుధాంషు కిరణ్ పటేల్, టిఆర్ఎస్ పార్టీ ప్రెసిడెంట్ కందాడ నాగిరెడ్డి, జైపాల్ రెడ్డి, ప్రకాశం, మహేశ్వర్ రెడ్డి, శాంతుకుమార్, కేదార్నాథ్, గోవర్ధన్, పాపిరెడ్డి, సత్తి రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## 10వ డివిజన్లో రూ 61లక్షల వ్యయంతో సీసీ రోడ్డు పనులను ప్రారంభించిన మంత్రి మల్లారెడ్డి



మేడివల్లి, నవంబర్3 (ప్రజాపాలన ప్రతినిధి) బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ 10వ డివజన్ కార్పొరేటర్ బొమ్మక్ సుగుణ బాలయ్య ఆధ్యర్యంలో డివిజన్లోని న్యూ హేమ నగర్ కాలనీలో రూ 61 లక్షల వ్యయంతో సీసీ రోడ్ల పనుల ప్రారంభోత్సవానికి ముఖ్య అతిథులుగా మంత్రివర్యులు చామకూర మల్లా రెడ్డి, మేయర్ సామల బుచ్చి రెడ్డి, డిప్యూటీ మేయర్ కొత్త లక్ష్మీ రవి గౌడ్ పాల్గొని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కమిషనర్ భువనగిరి శ్రీనివాస్, డిఈ కొమురయ్య, కార్పొరేటర్లు దొంతరబోయిన మహేశ్వరి కృపాసాగర్ ముదిరాజ్, సీసా వెంకటేష్ గౌడ్, సుమన్ నాయక్, కో ఆప్షన్ సభ్యులు రంగా బ్రహ్మన్న గౌడ్, తెరాస సీనియర్ నాయకులు బొమ్మక్ బాలయ్య,10వ డివిజన్ అధ్యక్షుడు వెల్లంకి శ్రీనివాస రావు, ప్రధాన కార్యదర్శి బైర బోయిన మల్లేశ్, మహిళ అధ్యక్షురాలు రమా దేవి, కమిటీ సభ్యులు లక్ష్మారెడ్డి,నవీన్, చక్రవర్తి, జాన్ వెస్లీ కనక మహా లక్ష్మి, పుష్ప, 22వ డివిజన్ అధ్యక్షుడు పోకల రవి, ప్రధాన కార్యదర్శి కరుణాకర్ రెడ్డి, సురేష్, కాలనీ సభ్యులు ఓం ప్రకాశ్, డా.రాజు, కేశవ రెడ్డి, చంద్రమౌళి, వీరన్న చారి తదితరులు పాల్గొన్నారు.

## క్యాన్సర్ తో బాధపడుతున్న మహిళకు రూ 20,000 లు అందజేత



మంచిర్యాలనవంబర్3 (ప్రజాపాలన ప్రతినిధి) : పాత గరిమెళ్ల 6 వ వార్డు విశ్వ బ్రాహ్మణ కుటుంబానికి చెందిన కమల కటిక పేదరికం అనుభవిస్తూ క్యాన్సర్ వ్యాధితో బాధపడుతూ ఆపన్నహస్తం కోసం ఎదురుచుస్తున్నారు. ఈ విషయం తెలుసుకుని మంచిర్యాల జిల్లా విశ్వబ్రాహ్మణ విశ్వకర్మ సంఘం కమిటీ సభ్యులకు తెలియజేయగా నే వెంటనే స్పందించి వారికి వైద్య చికిత్స కొరకు 20,000 రూపాయలు బుధవారం అందజేశారు. ఈ సందర్భంగా విశ్వబ్రాహ్మణ విశ్వకర్మ సంఘం జిల్లా అధ్యక్షులు మడుపు రామ్ ప్రకాశ్ మాట్లడుతూ ఆపదలో ఉన్న పేదవారికి సహాయం చేయడం వల్ల ఆత్మ తృప్తి , ఆనందం, ఆరోగ్యం లభిస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో విశ్వబ్రాహ్మణ సంఘం రాష్ట్ర కార్యదర్శి పెద్దపల్లి పురుషోత్తం, కొత్తూరి రాజయ్య, జిల్లా అధ్యక్షులు మడుపు రామ్ ప్రకాష్, తాటికొండ మల్లేష్, కౌన్సిలర్ సుంకరి రమేష్, పూసల వెంకన్న, జంబోజు తిరుపతి, శ్రీరామోజు రాజు,చింతల మల్లేష్, అక్కేన పెల్లి మధు, క్రై రోజు సురేందర్, గంగాధర్, అమృతహస్తం వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు సిద్దం రమేష్, కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.



## ధర్మం వైపు ఓట్లేసిన హుజురాబాద్ ప్రజలు

బాలాపూర్:నవంబర్3 (ప్రజాపాలన ప్రతినిధి) : హుజూరాబాద్ నియోజకవర్గంలో కారా... కమలమా.. అని ప్రతి పార్టీ వాళ్లు ప్రజా ప్రతినిధులు మహా మహా నేతలు, మంత్రులు, ఎమ్మెల్యేలు,ఎమ్మెల్సీలు తిష్ట ఏసుకొని హుజురాబాద్ లో కూర్చున్నారు. ప్రజలు అధర్మాన్ని వదిలి ధర్మం వైపు అడుగులు వేయడం ఈటెల రాజేందర్ గెలిచిన శుభ సందర్భంగా బడంగ్ పేట్ కార్పొరేషన్ ఏడో డివిజన్ కార్పొరేటర్ గడ్డం లక్ష్మారెడ్డి ఆధ్వర్యంలో మంగళవారం గుర్రం గూడా లో ఈటెల గెలుపు సంబరాలు ఘనంగా నిర్వహించారు. బాణసంచాను కాల్చి బిజెపి కి తిరుగులేని తీర్పు ఇచ్చారని చెప్పారు. అధికార పార్టీ కుట్రలు, కుతంత్రాలు, ప్రలోభాల మధ్య తన సేవతో ప్రజల గుండెల్లో చోటు తో పాటు హుజురాబాద్ ఎన్నికల్లో అత్యధిక మెజార్టీతో గెలుపొందిన ఈటల రాజేందర్

## వికలాంగులకు స్వయం ఉపాధి కోసం ఆర్థిక సహాయం..రాంబ్రదర్స్ ఫౌండేషన్ ఫౌండర్ డి.యన్.ఎస్



ఇబ్రహీంపట్నం నవంబర్3 (ప్రజాపాలన ప్రతినిధి) :ఇబ్రహీం పట్నం నియోజక వర్గం బుధవారం రోజు మంచాల మండలములోని ఎల్లమ్మ తండా గ్రామములో వికలాంగుడైన సపావట్ సుమన్ నాయక్ కి నవసమాజ్ నిర్మాన్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు రాంబ్రదర్స్ ఫౌండేషన్ ఫౌండర్ దేవరాం నాయక్ సపావట్ స్వయం ఉపాధి (కిరాణ షాప్) కోసం రాంబ్రదర్స్ ఫౌండేషన్ ద్వారా ఆర్థికంగా ఐదు వేల రూపాయలను అందజేశారు. ఈ సందర్భంగా దేవరాం నాయక్ మాట్లాడుతూ యువతకి ప్రభుత్వాలు ప్రభుత్వ ఉద్యోగాలు ఇచ్చే పరిస్థితి లేదని కావునా బిప్రభుత్వ ఉద్యోగాల కోసం వేచి చూస్తూ విలువైన సమయాన్ని వృద్ధా చేసుకోవద్దని అన్నారు. కాబట్టి యువత మరియు వికలాంగులు స్వయం ఉపాధి మార్గాన్ని ఎంచుకొని తమ కాళ్ళ మీద తామే నిలబడి ఆ రంగంలో రాణించాలన్నారు. స్వయం ఉపాధి రంగంలో గ్రామములో ఉన్న ప్రతి నిరుపేద కుటుంబానికి మరియు వికలాంగులకు అండగాబి ఉంటామని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో %చీమా% గ్రామ శాఖ అధ్యక్షులు భజన్ లాల్, వార్డు సభ్యులు శంకర్ నాయక్, నరికుమార్, రమేష్, సతీష్, శ్రీను, తారు మరియు సమాన్ తదితరులు పాల్గొన్నారు.

## రూ 6.5 లక్షలతో సీసీ రోడ్డు పనులను ప్రారంభించిన మంత్రి మల్లారెడ్డి కార్పొరేటర్ హేమలత జంగారెడ్డి



మేడిపల్లి, నవంబర్3 (ప్రజాపాలన ప్రతినిధి) : బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ 18వ డివిజన్ ఈస్ట్ హనుమాన్ నగర్ కాలనీ కమ్యూనిటీ హాల్ వద్ద రూ 6.5 లక్షల వ్యయంతో సీసీ రోడ్డు పనుల ప్రారంభోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కార్మిక శాఖ మంత్రివర్యులు చామకూర మల్లారెడ్డి పాల్గొని స్థానిక కార్పొరేటర్ పులకండ్ల హేమలత జంగారెడ్డి, మేయర్ బుచ్చి రెడ్డి, డిప్యూటీ మేయర్ కొత్త లక్ష్మీరవి గౌడ్ లతో కలిసి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో టీఆర్ఎస్ సీనియర్ నాయకులు పులకండ్ల జంగారెడ్డి ,మిట్టపల్లి సురేందర్ రెడ్డి ,18 వ డివిజన్ టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు తిరునగరి ప్రమోద్ కుమార్, ప్రధాన కార్యదర్శి మొగుళ్ల రవికాంత్ రెడ్డి, ఉదయ్ నగర్ కాలనీ సెక్రెటరీ ప్రభాకర్,గడ్డం నరేందర్ కుమార్, దొంతి రమేష్ కుమార్ ,వెంకటాచారి,నాయిని గోపాల్ రెడ్డి,గుడి మధుసూదన్ రెడ్డి,నవీన్,18వ డివిజన్ మహిళ కమిటీ అధ్యక్షురాలు అరుణ జ్యోతి, ధనలక్ష్మి, స్వప్న, నాయిని గోపాల్ రెడ్డి,కోయాడా నర్సింహా,నగేష్,లోకేష్,నాగభూషణం,మనోజ్ కుమార్,ఆంజనేయులు గౌడ్, మోహన్, తిరుపతి రెడ్డి, ఆకృతి టౌన్షిప్ అధ్యక్షుడు యుగంధర్ రెడ్డి పాల్గొన్నారు.

## బోడుప్పల్లో రూ 2.27 కోట్లతో పలు అభివృద్ధి పనులను ప్రారంభించిన మంత్రి మల్లారెడ్డి



మేడిపల్లి, నవంబర్3 (ప్రజాపాలన ప్రతినిధి) బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో రూ 2.27 కోట్ల వ్యయంతో వివిధ డివిజన్లలో పలు అభివృది కార్యక్రమాల ప్రారంభోత్సవానికి ముఖ్య అతిథులుగా కార్మికశాఖామాత్యులు చామకూర మల్లారెడ్డి హాజరై మేయర్ సామల బుచ్చిరెడ్డి డిప్యూటీ మేయర్ కొత్త లక్ష్మి రవి గౌడ్, స్థానిక కార్పొరేటర్లు లతో కలిసి సీసీ రోడ్లు, డ్రైనేజ్ వంటి మౌలిక వసతుల పనులను మంత్రి ప్రారంభించారు. ఈ మేరకు 2వ డివిజన్ ఇందిరానగర్లో డ్రైనేజీ పనులకు 50 లక్షలు,16వ డివిజన్ ఎస్బిఆర్ కాలనీలో సీసీ రోడ్డుకు 50 లక్షలు,16వ డివిజన్ టెలిఫోన్ కాలనీలో సీసీ రోడ్డుకు 8 లక్షలు,13వ డివిజన్ దేవేందర్ నగర్ సీసీ రోడ్డు 12.6 లక్షలు,10వ డివిజన్ న్యూ హేమనగర్ సీసీ రోడ్డు 62 లక్షలు,11వ డివిజన్ తిరుమల మెడోస్ సీసీరోడ్డు 38 లక్షలు,18వ డివిజన్ సీసీరోడ్డు ఈస్ట్ హనుమాన్ నగర్ 6.5 లక్షలు. ఈ కార్యక్రమంలో కమిషనర్ శ్రీనివాస్, బోడుప్పల్ కార్పొరేషన్ టీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు మంద సంజీవ రెడ్డి, కార్పొరేటర్లు సింగిరెడ్డి పద్మా రెడ్డి, కొత్త చందర్ గౌడ్, దొంతరబోయిన మహేశ్వరి కృపసాగర్ ముదిరాజ్, చీరాల నరసింహ, సుమన్ నాయక్, సీసా వెంకటేష్ గౌడ్, టీఆర్ఎస్ నాయకులు గుర్రాల వెంకటేష్ యాదవ్, కృపసాగర్ ముదిరాజ్, శేఖర్ రెడ్డి, మీసాల కృష్ణ, కో అప్షన్ సభ్యులు,సీనియర్ నాయకులు,మున్సిపల్ అధికారులు పాల్గొన్నారు.

## జీ ఏ అర్ కన్స్ట్రక్షన్ అండ్ సివిల్ సర్వీసెస్ కార్యాలయాన్ని ప్రారంభించిన మేయర్ జక్కా వెంకట్ రెడ్డి



మేడిపల్లి, నవంబర్3 (ప్రజాపాలన ప్రతినిధి): పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 24వ డివిజన్ ఓం విహార్ కాలనీలో జీ ఏ ఆర్ కన్స్ట్రక్షన్స్ అండ్ సివిల్ సర్వీసెస్ కార్యాలయ ప్రారంభోత్సవానికి ముఖ్య అతిథులుగా మేయర్ జక్కా వెంకట్ రెడ్డి, డిప్యూటీ మేయర్ కుర్ర శివ కుమార్ గౌడ్, స్థానిక కార్పొరేటర్ ఎంపల్లి అనంత రెడ్డి హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా మేయర్ వెంకట్ రెడ్డి మాట్లాడుతూ ప్రతి మనిషి జీవితంలో సొంత ఇల్లు అనేది కల ఆ కల సాకారానికి జి ఏ ఆర్ కన్స్ట్రక్షన్స్ అండ్ సివిల్ సర్వీసెస్ సంస్థ ఆధ్వర్యంలో నూతన గృహ నిర్మాణాలకు మంచి అవకాశాలు కల్పిస్తుందని పేర్కొన్నారు. గత 20 సంవత్సరాలుగా టైల్స్ ఉత్పత్తి రంగంలో ఉన్న అనుభవం నిర్మాణ రంగంలో ఉన్న అనుభవంతో పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ ప్రజలకు అందుబాటులోకి తెచ్చినందుకు నిర్వాహకులు ప్రొప్రైటర్ గువ్వ అభిలాష్ రెడ్డిని అభినందించారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ నాయకులు ఆలవాలా దేవేందర్ గౌడ్, డివిజన్ నాయకులు, శ్రేయోభిలాషులు బంధుమిత్రులు పాల్గొన్నారు.

## సున్నపు చెరువులో చేపలను వదిలిన కార్పొరేటర్లు



బాలాపూర్ నవంబర్ 3 (ప్రజాపాలన ప్రతినిధి) : బుధవారం నాదర్గుల్ మత్స్య కారుల సంఘం ఆధ్వర్యంలో సున్నం చెరువులో చేపలు వదలడానికి ముఖ్య అతిథులుగా స్థానిక కార్పొరేటర్లు నిమ్మల సునీత శ్రీకాంత్ గౌడ్, తోట శ్రీధర్ రెడ్డి, గూడెపు ఇంద్రసేన తోపాటు మత్స్యకారుల సంఘం సభ్యులు పాల్గొని చేపలు వదిలారు.

## స్పోర్ట్స్ అండ్ అథారిటీ ఆఫ్ ఇండియా ఆద్వర్యంలో కిక్ బాక్సింగ్ పోటీలు




హైదరాబాద్ నవంబర్ 3 ప్రజాపాలన ప్రతినిధి: స్పోర్ట్స్ అండ్ అథారిటీ ఆఫ్ ఇండియా ఆద్వర్యంలో కిక్ బాక్సింగ్ పోటీలు జోరుగా నిర్వహించారు. నిర్మల్ జిల్లా బాసరలో జరిగిన కిక్ బాక్సింగ్ పోటీల్లో సంగారెడ్డి జిల్లా నారాయణ్ ఖేడ్ అసెంబ్లీ నియోజకవర్గంలోని సిర్గాపూర్ గ్రామానికి చెందిన నాగిశెట్టి పటేల్ కుమారుడు రెండు సిల్వర్ మెడల్స్ సాధించారని సమాచారం. బంధువులు స్నేహితులు తదితరులు అభినందనలు తెలియజేశారు.

## మంత్రి నాగమణి కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేత



ఇబ్రహీంపట్నం నవంబర్3 (ప్రజాపాలన ప్రతినిధి) : రంగారెడ్డి జిల్లా లోని ఇబ్రహీంపట్నం మండలం ఉప్పరిగూడ గ్రామానికి చెందిన మంత్రి నాగమణి వృత్తిరీత్యా డ్వాక్రా పొదుపు సంఘాల గ్రామ బుక్ కీపర్ ఆమె (%ఎ ాా%) బ్రెయిన్ లో బ్లడ్ ఫ్లాట్ అయి, కోమా స్టేజీ లో ఉన్నది. హైదరాబాదులోని ఓవైసీ హాస్పిటల్ లో చికిత్స పొందుతున్నది. ఈ విషయం తెలుసుకున్న సర్పంచ్ బూడిద రామ్ రెడ్డి గారు. వారి కుటుంబానికి పదివేల రూపాయలు ,10.000 చికిత్స నిమిత్తం అందజేశారు అలాగే మానవత్వమున్న ప్రతి ఒక్కరూ కూడా తమకు తోచిన సహాయాన్ని అందిస్తారని కోరుకుంటున్నాము.

## అనంతగిరి ఆలయ ఈఓగా పదవీ బాధ్యతలు స్వీకరించిన టి.నరేందర్



వికారాబాద్ బ్యూరో 0 3 నవంబర్ ప్రజా పాలన : శ్రీ అనంత పద్మనాభ స్వామి దేవస్థానం అనంతగిరి ఆలయ కార్యనిర్వహణ అధికారిగా టి నరేందర్ పదవీ బాధ్యతలను బుధవారం స్వీకరించారు. వీరు షాద్ నగర్ లోని శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి దేవస్థానంలో విధులు నిర్వహించారు. శ్రీ అనంత పద్మనాభ స్వామి దేవాలయమునకు కార్యనిర్వహణ అధికారి గా బదిలీపై వచ్చారు. గతంలో ఇక్కడ విధులు నిర్వహించిన ఈఓ జి శేఖర్ గౌడ్ తాండూరు లోని శ్రీ భావిగి భద్రేశ్వరస్వామి దేవాలయమునకు బదిలీపై వెళ్లారు. ఈ నెల 14 నుండి జరిగే జాతర ఉత్సవాల్లో భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలుగ కుండా ఏర్పాట్లు చేస్తామని ఆలయ ఫౌండర్ ఫ్యామిలీ మెంబర్ ఎన్.పద్మనాభం ఆలయ ఈఓ టీ నరేందర్ జూనియర్ అసిస్టెంట్ శాంతు కుమార్ తెలిపారు.

## మార్వాడి యువ మంచ్ ఆధ్వర్యంలో ఆనంద్ సబ్ కేలియే కార్యక్రమం



బెల్లంపల్లి నవంబర్ 3 ప్రజా పాలన ప్రతినిధి: బెల్లంపల్లి పట్టణంలోని మున్సిపల్ కార్యాలయం లో మార్వాడి యువ మంచ్ ఆధ్వర్యంలో బుధవారం నాడు నేటి దీపావళి పండుగ సందర్భంగా " ఆనంద్ సబ్ కే లియే" కార్యక్ర మాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కార్యనిర్వాహక సిబ్బందికి, పారిశుధ్య కార్మికులకు మిఠాయిలు పంచారు, ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మున్సిపల్ చైర్ పర్సన్ జక్కుల శ్వేత శ్రీధర్, కమిషనర్ జంపాల రజిత పాల్గొన్నారు. ఈ సందర్భంగా చైర్మెన్ శ్వేత మాట్లాడుతూ దీపావళి పండుగ సందర్భంగా మున్సిపల్ సిబ్బందికి స్వీట్లు, మిఠాయిలు పంచడం పండుగ ప్రత్యేకతను తెలియజేస్తుందని అన్నారు. ఈ సందర్భంగా మార్వాడి యువ మంచ్ నాయకులకు, ప్రజాప్రతినిధులకు, ఆమె కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కమిషనర్ జంపాల రజిత ,మార్వాడి యువమంచ్ ప్రతినిధి పింటూ లోయ, తదితర వ్యాపార వేత్తలు, మున్సిపల్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## కిక్ బాక్సింగ్ లో కాంస్య పతకాన్ని సాధించిన కాసర్ల సందేశ్




బెల్లంపల్లి నవంబర్ 3 ప్రజా పాలన ప్రతినిధి: మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి పట్టణానికి చెందిన కాసర్ల సందేశ్ " కిక్ బాక్సింగ్" పోటీల్లో పాల్గొని కాంస్య పథకాన్ని సాధించినట్లు కిక్ బాక్సింగ్ కోచ్ రాచకొండ సంజీవ్, రాష్ట్ర అధ్యక్షులు రామాంజనేయులు, మాస్టర్ సతీష్ లు ఒక ప్రకటనలో తెలిపారు. బుధవారం నాడు వారు మాట్లాడుతూ ఈ నెల 12న నిర్మల్ జిల్లా బాసర లో జరిగిన పదమూడవ రాష్ట్రస్థాయి కిక్ బాక్సింగ్ పోటీల్లో పాల్గొని కాసర్ల సందేశ్ కాంస్య పతకాన్ని సాధించాడని , రానున్న రోజుల్లో జాతీయ అంతర్జాతీయ స్థాయి పోటీల్లో పాల్గొని మరిన్ని పతకాలు సాధించాలని వారు అభినందించారు.


# ప్రజాపాలన

జాతీయ తెలుగు దినపత్రిక తెలుగురాష్ట్రాల్లో విస్తృత పర్చేందుకు మా బిజినెస్ అసోసియేట్స్‌ను మీకు పరిచయం చేస్తున్నాం. దిగువ ఇవ్వబడిన బిజినెస్ అసోసియేట్స్ 'ప్రజాపాలన' జాతీయ తెలుగు దినపత్రికలో వార్తా సంబంధ విషయాల్లో,ప్రకటనలు స్వీకరించేందుకు,ప్రజాపాలన దిన పత్రిక చందా విషయమై ఎప్పుడూ మీకు అందుబాటులో ఉంటారు.

**బిజినెస్ అసోసియేట్స్-టెలిఫోన్ నెంబర్లు**

| | | |
|---|---|---|
| కడమంచి నారాయణ దాస్ | చేవెళ్ల | 9849526878 |
| డి. వరప్రసాద్ | తెల్లాపూర్ | 9553999990 |
| గణేష్ | బాలాపూర్ | 7993047109 |
| నరోత్తమ్‌రెడ్డి | మేడిపల్లి | 9346970159 |
| వెంకటచారి | మందమర్రి | 9440868581 |
| వెంకటస్వామి | మంచిర్యాల | 9515048103 |
| కళ్యాణ్ సి.ఎం. | కూకట్‌పల్లి | 7842672389 |
| ఎం. గైబులు | వికారాబాద్ | 9704570475 |
| జి.వి. శైలజ | శేర్లింగంపల్లి | 8919627871 |
| సత్య కిషోర్ | సిద్దిపేట | 6309723472 |
| బోడ మనోహర్ నంద | కరీంనగర్ | 9492417684 |
| బోడ మమత | జగిత్యాల | 9491127684 |
| ఓ.వి.దుర్గారావు | భద్రాద్రి కొత్తగూడెం | 9581872881 |
| జె.రాంబాబు | అశ్వరరావుపేట | 9505678245 |
| బి.శ్రీకాంత్ | భద్రాచలం | 9398430470 |
| సి.సుధీర్‌కుమార్ | సుజాతనగర్ | 9701992529 |
| రాజేందర్ ప్రసాద్ | ఖమ్మం | 7013953536 |
| పి.ఎన్.శ్రీనివాస్ | మధిర | 9030821362 |
| గంజిగుంట్ల వెంకన్న | పాలేరు | 9848895405 |
| ఆర్.రాజేశ్వర్ రావు | మయూర్ సెంటర్ | 9160400339 |
| మాలేడు నరేందర్ | ఖమ్మం రూరల్ | 8074550397 |
| టిఎస్.చక్రవర్తి | ఖమ్మం టౌన్ | 9948327333 |
| కె.సత్యం | పటాన్‌చెరు | 9866500289 |
| కోన.నరసింహారావు | మధిర రూరల్ | 9949426541 |
| ఆర్.శ్రీనివాస్ | ఎర్రుపాలెం మండలం | 8501020885 |
| బుక్య.శ్రీను | బోనకల్ | 868810293 |
| రత్నకిషోర్ నందు | ఎర్రుపాలెం | 7416156349 |


## నిజాంబాద్ ఎంపీ ధర్మపురి అరవింద్ పై ఎస్సీ,ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయాలని కోరుట్లలో ధర్నా రాస్తారోకో





కోరుట్ల,నవంబర్ 03 ( ప్రజాపాలన ప్రతినిధి):ఎంపీ ధర్మపురి అరవింద్ దళితులను కించపరిచే విధంగా వ్యాఖ్యలు చేసినందుకు నిరసనగా ఆల్ ఇండియా అంబేద్కర్ సంఘ ఆధ్వర్యంలో బుధవారం పట్టణంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద జాతీయ రహదారిపై నిజాంబాద్ ఎంపీ ధర్మపురి అరవింద్ దిష్టిబొమ్మను దగ్ధం చేసి రాస్తారోకో చేపట్టారు. అనంతరం పోలీస్ స్టేషన్ లో ధర్మపురి అరవింద్ పై ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయాలని వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా సంఘ నాయకులు మాట్లాడుతూ నిజామాబాద్ పార్లమెంట్ సభ్యులు ధర్మపురి అరవింద్ ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ చట్టాన్ని అవమానించి అనుచిత వ్యాఖ్యలు చేసినందుకు బహిరంగ క్షమాపణ చెప్పాలని సంఘాల నాయకులు డిమాండ్ చేశారు ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ చట్టాన్ని గౌరవించాల్సిన వ్యక్తి దళితుల ఆత్మగౌరవాన్ని కించపరిచే విధంగా మాట్లాడిన వ్యక్తి పై చర్యలు తీసుకోవాలి. అరవింద్ బహిరంగ క్షమాపణ చెప్పకపోతే సంఘాల ఆధ్వర్యంలో అరవింద్ ఇల్లు ముట్టడి చేస్తామని నేతలు డిమాండ్ చేశారు. అనుచిత వ్యాఖ్యలు చేసినందుకు పోలీసు యంత్రాంగం అతనిపై ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేసి శిక్షించాలని డిమాండ్ చేశారు. భారతదేశ రాజ్యాంగం ద్వారా ఎన్నికైన వ్యక్తి అత్యున్నత పదవిలో ఉండి ఒక ప్రెస్మీట్ ద్వారా భారత రాజ్యాంగ విలువలను మరిచి భారత రాజ్యాంగాన్ని అవహేళనగా చేస్తూ, దళిత ప్రజల మనోభావాలను కించపరుస్తూ చేసిన వ్యాఖ్యలను వెనక్కి తీసుకోవాలి. మీడియా ఛానల్స్ పత్రికలలో ఏ విధంగా అయితే వార్తలు వచ్చయో అదే మీడియా ముందు అదే పత్రికల, ఎలక్ట్రానిక్ మీడియా ముందు నిజామాబాద్ పార్లమెంటు సభ్యులు ధర్మపురి అరవింద్ క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ సంఘాల నాయకులు ఉయ్యాల నర్సయ్య ,బలిజ రాజారెడ్డి, వనతడుపుల అంజయ్య, దుంపల రాజ నర్సయ్య, కొంతం రాజ%శీ%, ఉయ్యాల శోభన్ ,సామల వేణు గోపాల్ ,పసుల కృష్ణ ప్రసాద్, మోర్తాడ్ లక్ష్మణ్, బర్ల లక్ష్మణ్ ,కుంటాల వికాష్ , ఇంద్రాల హరీష్ ,మంతెన గంగ నర్సయ్య, మండలంలోని అంబేద్కర్ సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## కుల వివక్ష వ్యతిరేక పోరాట కమిటీ ఆధ్వర్యంలో ఆర్డిఓకి వినతి పత్రం



ఇబ్రహీంపట్నం నవంబర్ 3 ప్రజాపాలన ప్రతినిధి :బుధవరంరోజు అబ్దుల్లాపురం మెట్టు తుర్కయంజాల్ మున్సిపాలిటీ కెవిపిఎస్ ఆధ్వర్యంలో ఆర్డిఓ ఇబ్రహీంపట్నం రంగారెడ్డి జిల్లా గారికి... మెమోరాండం ఇవ్వడం జరిగింది ఈ సందర్భంగా ముఖ్య అతిధులు రంగారెడ్డి జిల్లా కెవిపిఎస్ ఉపాధ్యక్షుడు యంజే . ప్రకాష్ కరత్ అబ్దుల్లాపూర్మెట్ కెవిపిఎస్ మండల అధ్యక్షులు ఇల్లూరి భాస్కర్ వీళ్లు ...మాట్లాడుతూ... దళితులకు ఎస్సీ కార్పొరేషన్ రుణాలు వెంటనే విడుదల చేయాలని మూడెకరాల భూమి ఇవ్వాలని డబల్ బెడ్రూమ్ ఇల్లు ఇవ్వాలని అబ్దుల్లాపూర్మెట్ మండల ప్రాంతాల్లో అన్ని గ్రామాల్లో స్మశాన వాటిక స్థలాలు లేని దగ్గర సర్వే చేసి స్మశాన వాటిక స్థలాలు ఇవ్వాలని ముఖ్యంగా... తుర్కయంజాల్ మున్సిపాలిటీ పరిధిలో గల 23 వ వార్డు సుందరయ్య నగర్ కాలనీ లక్ష్మీ నగర్ కాలనీ 22 వ వార్డు ఇందిరమ్మ కాలనీ ఈ కాలనీల వాళ్ళు స్మశాన వాటిక స్థలం లేక చాలా ఇబ్బందులకు గురి అవుతున్నారు గతంలో తావుల నరసింహ సర్పంచ్ గా ఉ న్నప్పుడు చాలాసార్లు గ్రామ సభల్లో మా కాలనీలలో స్మశాన వాటిక లేదని మెమోరాండం ఇవ్వడం జరిగింది వలిగ బాబు సర్పంచ్ గా ఉన్న కాలంలో కూడా గ్రామ సభల్లో మూడు కాలనీలకు స్మశాన వాటిక స్థలం లేదని మెమోరాండం ఇవ్వడం జరిగింది ఇంతవరకు ఎవరు పట్టించుకోలేదు కెవిపిఎస్ గా మా డిమాండ్. వీటిపైన పై అధికారులు పట్టించుకోక పోయిన యెడల కెవిపిఎస్ గా అన్ని మండల కేంద్రాల్లో అన్ని మున్సిపల్ ఆఫీస్ దగ్గర ధర్నాలు రాస్తారోకోలు చేస్తామని ఈ సందర్భంగా డిమాండ్ చేస్తున్నాం. ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారు సుందరయ్య కాలనీ 23.వ వార్డు కెవిపిఎస్ గ్రామ అధ్యక్షులు బి మాలాద్రి ఉపాధ్యక్షులు బి ఈశ్వర్ ప్రధాన కార్యదర్శి కే సత్యనారాయణ కోశాధికారి కె ఆదాము కమిటీ సభ్యులు ఫి దావీదు చింటూ పరమేష్ మహేష ఇందిరమ్మ కాలనీ 22.వ వార్డ్ బీసీ సంఘం గ్రామ అధ్యక్షులు కానుగుల యాదగిరి తదితరులు పాల్గొనడం జరిగింది.

## 11న టిఆర్ఎస్ పార్టీ పట్టణ కమిటీ సమావేశం..

**టీఆర్ఎస్ పట్టణ అధ్యక్షులు జీవీఆర్..**



తల్లాడ, నవంబర్ 3 (ప్రజాపాలన న్యూస్): ఈనెల 11వ తేదీన తల్లాడలో టిఆర్ఎస్ పార్టీ అన్ని విభాగాల పట్టణ కమిటీ సమావేశం నిర్వహిస్తున్నట్లు ఆ పార్టీ తల్లాడ పట్టణ కమిటీ అధ్యక్షులు గరిడేపల్లి వెంకటేశ్వరరావు(జీవీఆర్) తెలిపారు. బుధవారం తల్లాడ సొసైటీ కార్యాలయం వద్ద జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ తల్లాడ మండలంలో టిఆర్ఎస్ పార్టీ బలోపేతం కోసం ఈ సమావేశం నిర్వహిస్తున్నట్లు వెల్లడించారు. అదేవిధంగా ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను అర్హులైన ప్రతి ఒక్కరికి అందించే విధంగా పర్యవేక్షణ చేయడం జరుగుతుందన్నారు. సత్తుపల్లి శాసనసభ్యులు సండ్ర వెంకటవీరయ్య ఆదేశాల మేరకు సీఎం రిలీఫ్ ఫండ్, షాదీ ముబారక్, కల్యాణ లక్ష్మి తదితర పథకాలను అర్హులైన ప్రతి ఒక్కరికి త్వరితగతిన అందించే విధంగా కృషి చేయటం జరుగుతుందన్నారు. తల్లాడ పట్టణ అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారించినట్లు తెలిపారు. గ్రామాభివృద్ధిలో తమ తోడ్పాటునందించడం జరుగుతుందన్నారు. తల్లాడ పట్టణంతోపాటు మండలంలో పార్టీ బలోపేతం కోసం టిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు సైనికుల్లా పనిచేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో వైరా మార్కెట్ కమిటీ ఉపాధ్యక్షులు దూపాటి భద్రరాజు, ఉప సర్పంచ్ గుండ్ల వెంకటేశ్వర్లు, వీడీసీ చైర్మెన్, పట్టణ పార్టీ జోనల్ చైర్మన్ దగ్గుల శ్రీనివాసరెడ్డి, నాయకులు చల్లా నాగులు, వార్డ్ మెంబర్ రఘు, గుండ్ల నాగయ్య, సరికొండ కస్తూరిరాజు తదితరులు ఉన్నారు.

## తెలంగాణ బిసి జాగృతి ఆధ్వర్యంలో ఘన సన్మానం



మంచిర్యాల బ్యూరో, నవంబర్3, ప్రజాపాలన : రెవెన్యూ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులుగా ఎఒ ఈత్యాల కిషన్ ఎన్నికైన సందర్భంగా బుధవారం స్థానిక ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ లో ఘనంగా సన్మానించడం జరిగింది. ఈ సందర్భంగా తెలంగాణ బీసీ జాగృతి నాయకులు మాట్లాడుతూ ఎన్నికైన కిషన్ కు శుభాకాంక్షలు తెలియజేస్తూ రానున్న రోజుల్లో లో మరిన్ని పదవులు అధిరోహించి పేరు ప్రఖ్యాతలు గడించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ జాగృతి జిల్లా అధ్యక్షులు నరెడ్ల శ్రీనివాస్ , జిల్లా కార్యదర్శి గుమ్మల శ్రీనివాస్, పట్టణ అధ్యక్షులు రామ్ ప్రకాష్ , ఉపాధ్యక్షులు మెంటలా సంతోష్ , ఎడ్ల పుణ్యం , నాయకులు నగునూరి లక్ష్మణ్, రంగు అశోక్, దేవరకొండ విజయ భాస్కర్, యూత్ నాయకులు మంచర్ల సదానందం తదితరులు పాల్గొన్నారు



## యునైటెడ్ వే ఆఫ్ హైదరాబాద్ సంస్థ ఆధ్వర్యంలో మొక్కలు నాటిన కార్పొరేటర్ శ్రీవాణి వెంకట్రావు

మేడిపల్లి, నవంబర్3 (ప్రజాపాలన ప్రతినిధి) :యునైటెడ్ వే ఆఫ్ హైదరాబాద్ సంస్థ ఆధ్వర్యంలో హైదరాబాద్లోని కొన్ని డివిజన్లలో మొక్కలు నాటే ప్రోగ్రాంను నిర్వహిస్తున్న సందర్భంగా రామంతపూర్ డివిజన్లో ఈ ప్రోగ్రాం చిన్న చెరువు పక్కన నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా స్థానిక కార్పొరేటర్ బండారు శ్రీవాణి వెంకట్రావు పాల్గొని మొక్కలు నాటారు. కార్పొరేటర్ మాట్లాడుతూ యుడబ్ల్యూ హెచ్ నిర్వహిస్తున్న కార్యక్రమం చాలా మంచి కార్యక్రమం కాబట్టి వారిని అభినందిస్తూ, నా వంతు మీకు ఏం సహాయం కావాలన్నా చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో యు డబ్ల్యూ హెచ్ సంస్థ వైస్ ప్రెసిడెంట్ భూషణ్ రెడ్డి, అసోసియేట్ సాయికిరణ్, సర్కిల్ మేనేజర్ నరసింహారావు, సూపర్వైజర్ నర్సింగరావు, వారితో పాటు బిజెపి నాయకులు రామంతపూర్ డివిజన్ బిజెపి అధ్యక్షుడు బండారు వెంకట్ రావు, డివిజన్ ప్రధాన కార్యదర్శి సంకూరీ కుమారస్వామి, శైలేందర్ పాల్గొన్నారు.

## నూతన కమిషనర్ కు స్వాగతం పలికిన మీర్ పేట్ ప్రజా ప్రతినిధులు



బాలాపూర్: అక్టోబరు 23, ప్రజాపాలన ప్రతినిధి: మంగళవారం నూతనంగా బాధ్యతలు స్వీకరించిన మీర్ పేట్ కార్పొరేషన్ కమిషనర్ సి హెచ్ నాగేశ్వర్ కు కార్పొరేషన్ మేయర్, డిప్యూటీ మేయర్, ప్రజా ప్రతినిధులు కలిసి స్వాగతం పలికారు. కార్పొరేషన్ కార్యాలయంలో కమిషనర్ కు శాలువతో సన్మానించి సత్కరించారు. ఇంతకుముందు మున్సిపల్ కమిషనర్ గా బి. సుమన్ రావు 3,4 నెలల క్రితం బదిలీ అయ్యారు. అప్పటినుండి బాలాపూర్ తాసిల్దార్ శ్రీనివాస్ రెడ్డి ఇంచార్జి కమిషనర్ గా విధులు నిర్వహించారు. ఇప్పుడు ఇక్కడికి వచ్చిన కొత్త కమిషనర్ (జి.వి. ఎం సి హెచ్) గ్రేటర్ వరంగల్ మున్సిపాలిటీ అడిషనల్ కమిషనర్ గా విధులు నిర్వర్తించే అక్కడి నుండి బదిలీ అయ్యారు. మహేశ్వరం నియోజకవర్గం ప్రస్తుతం మీర్ పేట్ మున్సిపల్ కమిషనర్ గా బాధ్యతలను స్వీకరించారు. స్వాగతం పలికిన మేయర్ ముదవత్ దుర్గా దీప్ లాల్ చౌహన్, డిప్యూటీ మేయర్ తీగల విక్రమ్ రెడ్డి, ఎమ్మార్వో శ్రీనివాస్ రెడ్డి (మాజీ కమిషనర్), కార్పొరేషన్ కార్పొరేటర్లు సిద్ధల చిన్న బీరప్ప, ఏనుగుల అనిల్ కుమార్ యాదవ్, బైగాళ్ళ బాలమణి, మేకల రవీందర్ రెడ్డి,టిఆర్ఎస్ కార్పొరేషన్ నాయకులు నవీన్ కుమార్, సాయినాథ్ రెడ్డి, ఓం ప్రకాష్, తదితరులు పాల్గొన్నారు.

## వెల్గటూర్ ఎస్.ఐ నరేష్ కు తె.రా.స నాయకుల శుభాకాంక్షలు



వెల్గటూర్, నవంబర్ 03 (ప్రజాపాలన ప్రతినిధి) : వెల్గటూర్ ఎస్.ఐ నూతన బాధ్యతలు స్వీకరించిన ఈ సందర్భంగా వెల్గటూర్ మండల తె.రా.స మండల శాఖ బుధవారం రోజు మండల శాఖ అధ్యక్షులు సింహాచలం జగన్ ఆధ్వర్యంలో కలిసి శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జూపాక కుమార్, బొడకుంటి తిరుపతి గుండె జగదీష్, రంగు తిరుపతి, సింధుజ రెడ్డి, కొప్పుల రవీందర్, బందెల నర్సయ్య, కుమ్మరి వెంకటేష్, కోడి గంగయ్య, దురిశెట్టి మల్లేశం, నాగుల రమేష్, మెరుగు అశోక్, కనపర్తి సుధాకర్ రావు, ఎర్రోళ్ల మహేష్, ద్యావనపల్లి శివరాజం, చిత్తారి రాజయ్య, చొప్పదండి సంతోష్, పార వేణు, రామిళ్ళ వినోద్, పల్లెర్ల సతీష్ కుమార్ తదితరులు కలిసిన వారిలో ఉన్నారు.

## సిరిపురం కొత్లాపూరు గ్రామాలలో మినీ పార్కు ఏర్పాటు చేయాలి: ఎంపిడిఓ వెంకట్రామ్ గౌడ్



వికారాబాద్ బ్యూరో 03 నవంబర్ ప్రజాపాలన : సిరిపురం కొత్లాపూర్ గ్రామాలలో మినీ పార్కు ఏర్పాటు చేయాలని మర్పల్లి మండల ఎంపిడిఓ వెంకటరావు గౌడ్ అన్నారు. బుధవారం మర్పల్లి మండల కార్యాలయంలో పంచాయతీ కార్యదర్శులకు, సాంకేతిక సహాయకులకు, పిఆర్ ఏఈ, ఆర్అండ్ బి ఏఈలతో ఎంపిడిఓ వెంకట్ రామ్ గౌడ్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పంచాయతీరాజ్ రోడ్లు, ఆర్ అండ్ బి రోడ్లు, మొక్కలు నాట్టుటకు యాక్షన్ ప్లాన్, 2022-23 సంవత్సరమునకు సర్వైవల్ క్యాప్చర్ 100% పేమెంట్ చేయడం, వాచ్ అండ్ వార్డ్ మాస్టర్ లు తీసుకొని గ్రామంలోని రైతులకు అందజేయాలని పేర్కొన్నారు. వెంటనే పనులు చేపట్టాలని కార్యదర్శులకు తెలియచేయడం జరిగింది. నర్సరీలో 15000 మొక్కలు పెంచుటకు 15 బెడ్లు సిద్ధం చేయాలని తెల్పారు. సర్వేవెల్ పేమెంట్ మొదటి వారం లోపు కంప్లీట్ చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఎంపిఓ సోమలింగం ఏఈ శ్రావణ్ కుమార్ ఏపీవో అంజిరెడ్డి, ఇసి విఠల్ రావు , కార్యదర్శులు, టెక్నికల్ అసిసటెంట్లు తదితరులు పాల్గొన్నారు.

# నేను పుట్టి పెరిగిన ప్రపంచం..



బిఎస్.రాములు

## 1949-59 - చరిత్ర నేపథ్యం

పారిశ్రామిక విప్లవం, పారిశ్రామిక ఉత్పత్తులు కోట్లాది ప్రజల ఉపాధిని, జీవితాలను శిథిలం చేసి అనేక మలుపులు తిప్పాయి. పేదరికంలోకి నెట్టివేశాయి. కొత్త వృత్తులకు తరిమాయి. అలా నా బాల్యంలో తల్లిదండ్రులు తమ చేనేత కుల వృత్తులు గిట్టుబాటు కావడం తగ్గిపోయి కొత్త వృత్తుల వెతుకులాటలో ముంబయి చేరారు. నాన్న బట్టలమిల్లు కార్మికుడుగా పరిణామం చెందాడు.

తొలి కార్మిక వర్గ దృక్పథాలు, భావజాలాలు ప్రపంచవ్యాప్తంగా చేనేత వృత్తి నిపుణుల నుండి కార్మికవర్గంగా మారుతున్న వారి నుండి ప్రారంభమైంది. దానినుండే బట్టల మిల్లు యజమాని అయిన ఎంగెల్స్ తన భావజాలాన్ని మార్క్సుతో కలిసి సంశ్లేషించారు. నిజమైన కార్మికవర్గ భావజాలం ఇలా తొలి, మలి దశల్లో చేనేత వృత్తి కార్మికవర్గం సృష్టించింది. వారి అనుభవాలను, చైతన్యాన్ని, జీవన పరిణామాలను మేధావులు, సామాజిక శాస్త్రవేత్తలు పలు రకాలుగా విశ్లేషించారు.

డా॥ బి.ఆర్.అంబేద్కర్ 1929లో సైమన్ కమిషన్‌కు అందజేసిన రిపోర్టులో దేశంలోని కుటీర పరిశ్రమలను దెబ్బతీస్తూ పారిశ్రామిక సరుకులకు సబ్సిడీలిస్తూ బ్రిటీష్ పాలకులు భారతదేశ పతనానికి, చేతివృత్తుల వారు అణగారి పోవడానికి, పేదరికంలోకి దిగజారిపోవడానికి ఎలా కారణమయ్యారో లెక్కలతో సహా వివరించారు.

1850-1900 దాకా దేశంలో అన్ని కులాలవాళ్లు గ్రామాల్లో ఏకులు వడికి కండెలు, నూలు తయారు చేసేవాళ్లు. ప్రతి ఇంటా పత్తి పండించే వాళ్లు. ఇంటిముందు, ఇంటి వెనుక పెరళ్లలో పత్తి చెట్లను పెంచేవాళ్లు. నూలు మిల్లులు వచ్చాక నూలు దారం వడకడం తగ్గిపోయింది.

దేశంలో చేనేత వృత్తి కులాలు సుమారు 30 దాకా వుంటాయి. రకరకాల పేర్లతో పిలుస్తుంటారు. పద్మశాలీలు అనే కులం అందులో ఒకటి. చేతితో వడికిన నూలుతో బట్టలు నేయడం వీరి కులవృత్తి. తరువాత నూలు మిల్లులు వచ్చాక కూడా మిల్లు నూలుతో బట్టలు నేస్తున్నప్పటికీ చేనేత కులాలు అని పిలిచే వాళ్లు. పెద్దబట్టల మిల్లులు వచ్చాక బొంబాయి, సూరత్, అహ్మద్‌నగర్, భివండి, సోలాపూర్, మాలెగాం, జాల్నా వలసలు వెళ్లి అదే వృత్తి చేస్తున్నప్పుడు వీరిని పవర్‌లూం కార్మికులని పిలిచారు. చేనేత నిపుణులు మరమగ్గాల కార్మికులుగా పిలవబడినప్పటికీ జీవితంలో, సామాజిక వర్గాల్లో పద్మశాలీలుగా సంస్కృతి, జీవన విధానం, భాష, నైపుణ్యం కొనసాగిస్తూ వచ్చారు. శతాబ్దాలుగా అబ్బిన నైపుణ్యం విశ్వకర్మ, చేనేత కులాల్లో ఆధునిక వృత్తుల్లోని నైపుణ్యం, కళాత్మకత తొందరగా పట్టుకొని ఎదగడానికి ఉపయోగపడింది. కులవృత్తి బట్టల మిల్లులకు బదిలీ అవడం వల్ల ఇతర వృత్తులు వెతుక్కోవాల్సిన అనివార్యత నుండి బీసీ కులాల నుండి అగ్రకులాలతో పోటీపడి చేనేత వృత్తికులాలు, విశ్వకర్మ తదితర కులాల వాళ్లు కళాకారులు, రచయితలు, మేధావులు, డాక్టర్లు, ఇంజినీర్లు, అడ్వకేట్లు,సైంటిస్టులు, ఉపాధ్యాయులు, వ్యాపారులు, రేడియో, వాచి, టీవీ, మెకానిక్‌లు మొదలైన రంగాల్లో ఎదిగారని అంటుంటారు. **(మిగతాభాగం రేపటి సంచికలో..)**

# నీట్ 2021 మెడిసిన్ విభాగంలో సత్తా చాటిన బానోత్ తేజస్విని



బోనకల్, అక్టోబర్ 3 ప్రజాపాలన ప్రతినిధి: మండల పరిధిలోని రావినూతల గ్రామ పడమర తండాకు చెందిన మధ్యతరగతి గిరిజన రైతు భాణోతు దేవ్ సింగ్ సరోజ దంపతుల కుమార్తె భానోత్ తేజస్విని నీట్ 2021 మెడిసిన్ విభాగంలో 520 మార్కులు సాధించి రావినూతల తూర్పు తండకు మరియు రావినూతల గ్రామానికి మంచి పేరు ప్రతిష్టలు తెచ్చిన తేజస్విని రావినూతల ప్రాథమిక ఉన్నత ప్రభుత్వ పాఠశాలలో పదో తరగతి వరకు విద్యను అభ్యసించింది. మెడిసిన్ విభాగంలో 520 మార్కులు సాధించడం పట్ల రావినూతల గ్రామ ప్రజలు అభినందనలు తెలియజేశారు, అభినందనలు తెలియజేసిన వారిలో మండల విద్యాశాఖ అధికారి యం .ఇందిరా జ్యోతి ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు చింతమనేని వెంకటేశ్వర్లు ,గ్రామ సర్పంచ్ కొమ్మినేని ఉపేందర్ రావి నూతల ఎం పి టి సి కందిమళ్ళ రాధ, ఉప సర్పంచ్ బోయినపల్లి కొండ , సొసైటీ ప్రెసిడెంట్ మైనేని నారాయణ, రైతు సంఘం మండల నాయకులు దొండపాటి నాగేశ్వరరావు, రావినూతల పూర్వ విద్యార్థి సంఘం నాయకులు చేబ్రోలు మల్లికార్జున్, చేబ్రోలు వెంకటేశ్వర్లు ,గిరిజన సంఘం జిల్లా ఉపాధ్యక్షులు గుగులోతు పంతులు, నరేష్, టీఎస్ యుటిఎఫ్ మండల ప్రధాన కార్యదర్శి గుగులోతు రామకృష్ణ ,భానోత్ తులసీదాస్, ,ఐద్వామండల ఉపాధ్యక్షురాలు గుగులోతు. శారద, మాజీ ఎంపిటిసి.గండు సైదులు, ఆర్.ఎం.పి అసోసియేషన్ నాయకులు కొంగర గోపి, జొన్నలగడ్డ ధనమూర్తి, డివైఎఫ్ఐ నాయకులు ఎర్రగాని నాగరాజు, కొమ్మినేని పిచ్చయ్య, బాణోతు గోపి, గొర్రె కాపురుల సంఘం నాయకులు మందా వీరభద్రం, జోయిన బోయిన గురవయ్య, గిరిజన సంఘం మండల నాయకులు అజ్మీరా గోపి, భుక్యా, శ్రీను, లావూరి వెంకటేశ్వర్లు ,భాణోతుమాన్య నాయక్, బాణోతు. నాగేశ్వరావు, సాదు, రావిజా, స్వామి, గుగులోతురూప్లా, సైదులు బాణోతురవి మరియు పడమర తండా కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

## మధిర తహసీల్దార్ సైదులుని సన్మానించిన మధిర కోల్డ్ స్టోరేజ్ అసోసియేషన్



మధిర నవంబర్ 3 ప్రజా పాలన ప్రతినిధి :ధరణి ద్వారా మధిర మండల ప్రజలకు మెరుగైన సేవలు అందించి జిల్లాలో ఉత్తమ తహసీల్దార్ గా ప్రశంసాపత్రాన్ని అందుకున్న మధిర తహసీల్దార్ సైదులుకి బుధవారం మధిర కోల్డ్ స్టోరేజ్ అసోసియేషన్ ఆధ్వర్యంలో శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. ఈ సంధర్భంగా కోల్డ్ స్టోరేజ్ అసోసియేషన్ నాయకులు మాట్లాడుతూ మధిర మండల తహశీల్దార్ కార్యాలయానికి వస్తున్న రైతులకు ప్రజలకు విద్యార్థులకు సకాలంలో అందుబాటులో ఉంటూ ధరణి సమస్యలను పరిష్కరించడంలో పాటు ఎటువంటి జాప్యం లేకుండా మధిర తహశీల్దార్ కార్యాలయం నుండి ప్రజలకు అనేక సేవలు అందించటంలో తహసీల్దార్ సైదులు ఎంతో ముందున్నారని వారు పేర్కొన్నారు. అదే విధంగా కోవిడ్,మరియు తుఫాన్ విపత్కర సమయంలోనూ ప్రజలకు అండగా ఉండి సమస్యల పరిష్కారానికి సత్వరమే స్పందించి ప్రజలకు అందుబాటులో ఉంటూ ఉన్నతాధికారుల మన్ననలు పొందారన్నారు. ఇతర అధికారులు కూడా తహసీల్దారు సైదులను ఆదర్శంగా తీసుకుని ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని ఈ సందర్భంగా ఆయన కోరారు.ఈ కార్యక్రమంలో మధిర కోల్డ్ స్టోరేజీల అసోసియేషన్ అధ్యక్ష కార్యదర్శులు మందడపు రామకృష్ణ, కళ్యాణపు పుల్లారావు, మల్లాది వాసు నంబూరి శ్రీహరి, జమీర్, ఎస్ఎన్ఆర్, ఈధర సుబ్బారావు, వనమా హరిబాబు, భద్రయ్య తదితరులు పాల్గొన్నారు.

## దీపావళి పర్వదినాన్ని ఆనందంగా జరుపుకోవాలి



ఇబ్రహీంపట్నం నవంబర్ 3 ప్రజాపాలన ప్రతినిధి :చెడుపై మంచి సాధించిన విజయానికి గుర్తుగా దీపావళి పండగ జరుపుకోవాలని, నందివనపర్తి గ్రామ ప్రజలకు సర్పంచ్ కంబాలపల్లి ఉదయశ్రీ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ అందరి జీవితాల్లో కోటి కాంతుల దీపావళి ఆనందం వెల్లివిరియాలని, గ్రామ ప్రజలంతా సంపన్నంగా, ఆరోగ్యంగా ఉండాలనికోరుతూ కోవిడ్ నిబంధనలు తప్పనిసరిగా పాటించి పండుగ జరుపుకోవాలని పిలుపునిచ్చారు. మీ అందరి సహకారంతో గ్రామ అభివృద్ధి నీ ప్రగతి పథంలోకి తీసుకు వెళ్తానని ఆమె పేర్కొన్నారు.

## శ్రీ హనుమాన్ మందిరం పునఃనిర్మాణానికి విరాళం: సర్పంచ్ దేవరదేశి ఇందిర అశోక్



వికారాబాద్ బ్యూరో 03 నవంబర్ ప్రజాపాలన : శ్రీ హనుమాన్ మందిరం పునఃనిర్మాణాన్ని సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దుతామని పట్లూరు గ్రామ సర్పంచ్ దేవరదేశి ఇందిర అశోక్ అన్నారు. బుధవారం వికారాబాద్ నియోజకవర్గ పరిధిలో గల మర్పల్లి మండలానికి చెందిన పట్లూరు గ్రామంలో శ్రీ హనుమాన్ మందిరం పునఃనిర్మాణానికి దాతలు ఆర్థిక చేయూతనందిస్తున్నారని పేర్కొన్నారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ కీ.శే.దేశ్పాండే నర్సింగ్ రావు చిన్న అల్లుడు సిద్దిపేట వాస్తవ్యులు పాలమాకుల ప్రవీణ్ కుమార్ కిరణ్మయ్ లక్షా 1116 రూపాయలు విరాళంగా అందజేశారని స్పష్టం చేశారు. దాతలు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి దేవాలయం పునఃర్నిమాణానికి తమ వంతు ఆర్థిక చేయూత ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. ఆలయం పునఃనిర్మాణానికి సహకరించిన పాలమాకుల ప్రవీణ్ కుమార్ కిరణ్మయ్ కు వారి కుటుంబ సభ్యులకు ఆంజనేయ స్వామి వారి ఆశీస్సులు సదా ఉండాలని పట్లూరు గ్రామ ప్రజలు మనసా వాచా కోరారు. పట్లూరు గ్రామ ప్రజలు ప్రత్యేకంగా వారికి కృతజ్ఞతాభివందనాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నందయోల్ల శ్రీశైలం, మంగలి బాబురావు, మొగిలిగుండ్ల శంకరయ్య, కొండయోల్ల లాలయ్య, సిరిపురం యాదయ్య తదితర గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## 2లక్షల 50వేల రూపాయల ఎల్ ఓసీ ని అందజేసిన ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్ రెడ్డి



ఇబ్రహీంపట్నం నవంబర్ 3 ప్రజా పాలన ప్రతినిధి :ఇబ్రహీంపట్నం మున్సిపాలిటీకి చెందిన జలమోని జంగయ్య అనారోగ్యంతో హైదరాబాద్ లోని నిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. వైద్యం ఖర్చుల నిమిత్తం ముఖ్యమంత్రి సహాయనిది నుండి 2,50,000రూపాయల ఎల్.ఓ.సి ని మంజూరు చేయించి బుధవారం జంగయ్య కుమారుడు తరుణ్ కు క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్ రెడ్డి చేతుల మీదుగా అందజేశారు. ఈ కార్యక్రమంలో జెర్కొని రాజు, బర్ల జగదీష్, నిట్టు జగదీష్ బంటీ యూత్ ఫోర్స్ సభ్యులు పాల్గొన్నారు.

## బీజేపీ శ్రేణుల సంబరాలు



కొడిమ్యాల, నవంబర్ 03 (ప్రజాపాలన ప్రతినిధి): అసెంబ్లీ ఉపఎన్నికలో మాజీమంత్రి బీజేపీ అభ్యర్థి అయిన ఈటెల రాజేందర్ అధికార పార్టీ అభ్యర్థి గెల్లు శ్రీనివాస్ పై ఘన విజయం సాధించిన సందర్భంగా బీజేపీ నాచుపల్లి శాఖ నాయకులు టపాసులు పేల్చి స్వీట్లు పంచి సంబరాలు చేసుకుని ఈటెలను గెలిపించినందుకు హుజురాబాద్ ప్రజలకు అభినందనలు తెలిపారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ముఖ్యమంత్రి కేసీఆర్ ఎన్నికల సమయంలో చెప్పిన దళిత బంద్ పథకాన్ని రాష్ట్రంలోని ప్రతి దళిత కుటుంబానికి వర్తింపజేయాలని,నిరుద్యోగులు ఆత్మహత్యలు చేసుకోకుండా ఉద్యోగ నోటిఫికేషన్ ను వెంటనే విడుదల చేయాలని కోరారు. 2023లో జరుగబోయే అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ అత్యధిక స్థానాలను గెలుచుకుని తెలంగాణా లో అధికారాన్ని కైవశం చేసుకుంటుందని అన్నారు.ఈ కార్యక్రమంలో వగల శ్రీనివాస్ చారి,ఆకునూరి తిరుపతి, కొత్తూరి లక్ష్మణ్, గంద్ర ప్రమోద్ రావు, ఆకునూరి చందు,కొత్తూరి ప్రేమ్,కొండూరి కిషోర్,ఆకునూరి చిన్నతిరుపతి,పోలవేని రాజు,బట్టు భరత్,శ్యామ్ మరియు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## వరి ధాన్యం కొనుగోలు కేంద్రంను ప్రారంభించిన శాసనసభ్యుడు భూపాల్ రెడ్డి



హైదరాబాద్ నవంబర్ 3 ప్రజాపాలన ప్రతినిధి: వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించిన నారాయణఖేడ్ అసెంబ్లీ నియోజకవర్గ శాసనసభ్యుడు.ఈ సంవత్సరం అధిక వర్షపాతం నమోదు కావడంతో వరి ధాన్యం ఉత్పత్తి కూడా అధికంగానే ఉన్నది. తెలంగాణ ప్రభుత్వం రైతులను ఆదుకోవాలని అన్ని నియోజకవర్గాల్లో సెర్ప్/ఐకెపి ఆధ్వర్యంలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయాలని ఆదేశించారు. సంగారెడ్డి జిల్లా నారాయణ్ ఖేడ్ అసెంబ్లీ నియోజకవర్గ శాసనసభ్యుడు మహారెడ్డి భూపాల్ రెడ్డి, వ్యవసాయ అధికారులు స్థానిక ప్రజా ప్రతినిధుల సమక్షంలో బుధవారం నాడు సిర్గాపూర్ మండలంలోని గరిడేగాంలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రంను ప్రారంభించారు.ఈ సందర్భంగా శాసన సభ్యుడు మహారెడ్డి భూపాల్ రెడ్డి మాట్లాడుతూ రైతులు ప్రభుత్వం ఏర్పాటు చేసిన వద్ద కొనుగోలు కేంద్రాలను ఉపయోగించు కోగలరని మనవి చేశారు. రైతులు ఆరుగాలం కష్టపడి పండించిన వ్యయ ప్రయాసాలకు ఓర్చి పండించిన వరి ధాన్యంను తక్కువ ధరకు దళారులకు ఇచ్చి వారి చేతుల్లో మోసపోవద్దని హితవు పలికారు.ఈ కార్యక్రమంలో జిల్లా ప్రజా పరిషత్ సిర్గాపూర్ మండల నియోజకవర్గ ప్రాయోజిత సభ్యుడు రాఘవరెడ్డి, సిర్గాపూర్ మండల ప్రజా పరిషత్ అధ్యక్షుడు, స్థానిక నాయకులు ప్రజాప్రతినిధులు అధికారులు పాల్గొన్నారు.

## 80వేల రూపాయలు అందజేసిన ఎమ్మెల్యే మంచిరెడ్డి



ఇబ్రహీంపట్నం నవంబర్ 3 ప్రజాపాలన ప్రతినిధి : అబ్దుల్లాపూర్మెట్ మండల పరిధిలో తుర్కయంజాల్ మున్సిపాలిటీకి చెందిన సూరికంటి కిరణ్ రెడ్డి అనారోగ్యంతో పట్టణంలోని నిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతుండగా వైద్యం ఖర్చుల నిమిత్తం ముఖ్యమంత్రి సహాయనిధి నుండి 80,000రూపాయల ఎల్.ఓ.సి ని మంజూరు చేయించి బుదవారం రిజు స్థానిక ప్రజాప్రతినిధులతో కలిసి ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్ రెడ్డి తన క్యాంపు కార్యాలయంలో అందజేశారు.ఈ కార్యక్రమంలో కౌన్సిలర్,ఫ్లోర్ లీడర్ రమావత్ కళ్యాణ్ నాయక్,తెరాస నాయకులు తాళ్ళపల్లి మోహన్ గుప్తా,నియోజకవర్గ తెరాస యువజన విభాగం అధ్యక్షులు జెర్కొని రాజు,నియోజకవర్గ %ು=ూ౦% ప్రధాన కార్యదర్శి విజయ్ రజక్,15వ వార్డు వైస్ ప్రెసిడెంట్ సద్దం తదితరులు పాల్గొన్నారు.

## కోవిడ్ వ్యాక్సినేషన్ ప్రతి ఒక్కరు విధిగా వేయించుకోవాలి

**వికారాబాద్ ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్**



వికారాబాద్ బ్యూరో 03 నవంబర్ ప్రజాపాలన : కరోనా మహమ్మారిని తరిమికొట్టేందుకు కోవిడ్19 వ్యాక్సినేషన్ ఒక్కటే మార్గమని వికారాబాద్ ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్ అన్నారు. బుధవారం మోమిన్పేట్ మండల పరిధిలోని రాంనాథ్ గుడుపల్లి, గోవిందపూర్ గ్రామాలలో వికారాబాద్ ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్ "మీతో నేను" కార్యక్రమాన్ని మండల టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు దబ్బని వెంకట్ ఆధ్వర్యంలో సర్పంచులు బేగారి జగదీశ్వర్, కె.ఆశమ్మలతో కలిసి ఉదయం 7:00 నుండి గల్లీ గల్లీ తిరిగి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. గ్రామాల్లో పాడుబడ్డ ఇళ్లను వెంటనే కూల్చివేయాలని, ఇళ్ళ మధ్యలో పెంటకుప్పలను తొలగించాలని పంచాయతీ కార్యదర్శికి ఆదేశించారు. ప్రజలందరూ కోవిడ్ వ్యాక్సిన్ తప్పనిసరిగా తీసుకోవాలని సూచించారు. మిషన్ భగీరథ లీకేజీలకు వెంటనే మరమ్మతులు చేపట్టాలని మిషన్ భగీరథ డిపార్ట్మెంట్ అధికారులకు ఆదేశించారు. పంటపొలాల్లో వ్రేలాడుతున్న కరెంటు తీగలను సరిచేయాలని కరెంటు సమస్యలు పునరావృతం కాకుండా చుడాలని ఎలక్ట్రికల్ డిపార్ట్మెంట్ అధికారులను ఆదేశించారు. అంగన్ వాడీ కేంద్రంలో పిల్లలకు పౌష్టిక ఆహారం ఎప్పటికప్పుడు అందించాలని ఆదేశించారు. రైతులకు మోమిన్ పేట్ బ్రాంచ్ లో బ్యాంక్ సేవలందించాలని, గోవిందపూర్ రైతుల పాడి పశువులకు మోమిన్ పేట్ పశువైద్యశాలలో సేవలందించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, అధికారులు, పార్టీ నాయకులు కార్యకర్తలు, గ్రామస్థులు, తదితరులు పాల్గొన్నారు.

## చట్టాలపై అవగాహన సదస్సు.. తప్పులు చేస్తే శిక్షలు తప్పవు




జగిత్యాల, నవంబర్ 03 (ప్రజాపాలన ప్రతినిధి): బీరుపూర్ మండల్ కండ్లపల్లి గ్రామంలో న్యాయస్థాన చట్టాలపై అవగాహనా సధస్సును నిర్వహించారు. ప్రముఖ న్యాయవాది మధుకర్ మాట్లాడుతూ ప్రజలకు న్యాయస్థానం చట్టాలపై అవగాహనా కల్గి ఉండాలని భూమి తగాదాలు అత్యాచారాలు భార్యాభర్తల మధ్య గొడవలు తదితర అంశాలపై తొందరపడి ఆవేశాలకు గురి అయి కేసుల పాలై శిక్షలకు గురి కావద్దని అవగాహన కల్పించారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీ భలుమురి లక్ష్మణ్ రావు గ్రామ సర్పంచ్ పర్వతం రమేష్ ఉప సర్పంచ్ శ్రీను మంగేల సర్పంచ్ శారదనరేందర్ ఎంపీడీవో మల్లారెడ్డి పోలీస్ సిబ్బంది ఏఎస్సై శంకరయ్యా పీసీ మధుకర్ గంగాధరి సతీష్ కుమార్ శంకర్ గౌడ్ బుచ్చన్న రాజన్న పూరడి రాజన్నా పూరడి సత్తన్న కోట కిషన్ గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## ఆ రికార్డు కి రెండు మెట్ల దగ్గరలో రజనీ... ?



సౌంతిండియా సూపర్ స్టార్ అంటే రజనీకాంత్ నే చెప్పుకోవాలి. ఆయన మానియా అలాంటిది. కోలీవుడ్ తో మొదలెట్టి టాలీవుడ్ బాలీవుడ్ ని టచ్ చేసి ఖండాంతరాలకు కీర్తిని విస్తరించుకున్న నట దిగ్గజం రజనీకాంత్. నటుడిగా నాలుగు పదులు ప్రస్థానం పూర్తి అయింది. జీవితంలో ఏడు పదుల వయసు గడచింది. ఇక రజనీ అంటే ఊగిపోయే జనం తమిళనాట అడుగడుగునా కనిపిస్తారు. అలాంటి రజనీకాంత్ ఈ మధ్య తరచూ అనారోగ్యానికి గురి అవుతున్నారు. ఆయన గత ఏడాది కాలంలో చాలా సార్లు ఆసుపత్రికి వెళ్ళి రావడం జరిగింది. ఇది అభిమానులను తీవ్రంగా కలవరపెడుతోంది. రజనీ పార్టీ పెట్టాలే కానీ సీఎం ఆయనే అన్నంత వేవ్ ఆయన సొంతం. అయితే కేవలం అనారోగ్య కారణాల వల్లనే రజనీ రాజకీయాలకు స్వస్తి చెప్పారు. ఇపుడు తనను ఇంతటి వాడిని చేసిన సినీ సీమకు కూడా ఆయన దూరం కావాల్సి ఉంటుందా అన్న చర్చ అయితే ఉంది. దానికి కారణం రజనీ తరచూ అనారోగ్యం పాలు కావడమే. సినిమా చేయడం అంటే చిన్న విషయం కాదు. ఎంతో పరిశ్రమించాలి. అది కూడా హెల్త్ కండిషన్ బాగులేని పరిస్థితుల్లో డెబ్భై ఏళ్ల వయసులో అవసరమా అన్న ప్రశ్న అయితే ఫ్యామిలీలో తలెత్తే అవకాశం అయితే ఉంది. ఈ రోజుకు రజనీ సినిమాలకు నో చెబుతున్నట్లుగా ఎక్కడా ప్రచారం అయితే లేదు. ఆయన చేతిలో కమిట్ అయిన సినిమాలు కూడా కొన్ని ఉన్నాయి. అయితే రజనీ ఆరోగ్యం దృష్ట్యా ఇక సినిమాలకు గుడ్ బై కొడితేనే బెటర్ అని శ్రేయోభిలాషులు కూడా కోరుకుంటున్నారుట. రజనీకాంత్ ఫ్యాన్స్ అయితే తమ హీరో ఇంకా నటిస్తూనే ఉండాలని ఆ మ్యాజిక్ లో తామంతా తన్మయం చెందాలని ఆశ పడుతున్నారు. అన్నాత్తేతో కలిపి ఇప్పటికి 168 సినిమాలు చేసిన రజనీ మరో రెండు సినిమాలు చేస్తే 170 మూవీస్ కంప్లీట్ అవుతాయి. అంటే ఈ తరంలో అన్ని సినిమాలు చేసిన సూపర్ స్టార్ హీరో ఎవరూ లేరు కాబట్టి ఆ రికార్డుకి చేరువ కావడానికి కేవలం రెండు మెట్ల దూరంలో రజనీ ఉన్నారు. మరి ఆ సినిమాలు ఆయన చేసి ఫుల్ స్టాప్ పెడతారా లేక ఇక చాలు అనుకుంటారా. చూడాలి మరి ఏం జరుగుతుందో.

## పాన్ ఇండియా స్థాయిలో రవితేజ 'టైగర్ నాగేశ్వరరావు'




మాస్ మహారాజా రవితేజ వరుస సినిమాలతో జోరు మీద ఉన్నారు. ఈ ఏడాది ప్రారంభంలో 'క్రాక్' సినిమాతో బ్లాక్ బస్టర్ అందుకున్న రవితేజ.. ఇప్పటికే నాలుగు సినిమాలతో బిజీగా ఉన్నారు. ఈ క్రమంలో రేపు దీపావళి పండుగను పురస్కరించుకుని తాజాగా మరో ఆసక్తికరమైన ప్రాజెక్ట్ ని ప్రకటించారు. 'దొంగాట' ఫేమ్ వంశీ దర్శకత్వంలో రవితేజ హీరోగా ''టైగర్ నాగేశ్వరరావు'' అనే చిత్రాన్ని అనౌన్స్ చేశారు. 'టైగర్ నాగేశ్వరరావు' చిత్రాన్ని తేజ్ నారాయణ అగర్వాల్ సమర్పణలో అభిషేక్ అగర్వాల్ ఆర్ట్స్ బ్యానర్ మీద భారీ బడ్జెట్ తో అభిషేక్ నిర్మిస్తున్నారు. పాన్ ఇండియా స్థాయిలో తెలుగు తమిళ కన్నడ మలయాళ హిందీ భాషల్లో ఈ సినిమాని విడుదల చేయనున్నారు. ఈ విషయాన్ని వెల్లడిస్తూ.. 'అక్కడ దొంగలు దోపిడీదారులు ఉండేవారు. అదే విధంగా టైగర్ నాగేశ్వరరావు కూడా ఉన్నారు' అని చిత్ర బృందం ట్వీట్ చేసింది. 'ఫీల్ ది సైలెన్స్ బిఫోర్ ది హంట్' అంటూ రిలీజ్ చేసిన ''టైగర్ నాగేశ్వరరావు'' అనౌన్స్ మెంట్ పోస్టర్ విశేషంగా ఆకట్టుకుంటోంది. కాలికి కడియం పెట్టుకొని రవితేజ విభిన్నమైన గెటప్ లో రా అండ్ రస్టిక్ గా కనిపిస్తారని హింట్ ఇస్తోంది. అలానే అతను రైలు దొంగతనానికి వెళ్తున్నట్లు తెలియజేస్తోంది. అన్ని భాషల్లోనూ ఒకే టైటిల్ ని ఫిక్స్ చేశారు. 1970 లలో స్టువర్ట్ పురంలో పేరుమోసిన గజదొంగ నాగేశ్వరరావు బయోపిక్ గా ఈ సినిమా తెరకెక్కుతోంది. స్టువర్టుపురం దొంగల ముఠాలో నాగేశ్వరరావు ఒకడు. 'టైగర్' అనే పేరుతో ప్రసిద్ధి చెందారు. 70వ దశకంలో మోస్ట్ వాంటెడ్ నాగేశ్వరరావు పోలీసులను ముచ్చెమటలు పట్టించాడు. పోలీసులు మరియు జైలు నుండి చాకచక్యంగా తప్పించుకోవడంలో ఆరితేరిన తెలివైన దొంగ టైగర్. ఒకానొక సమయంలో చెన్నై జైలు నుంచి తప్పించుకున్న నాగేశ్వరరావు ను 1987లో పోలీసులు కాల్చి చంపారు. స్టువర్టుపురంలోని అతని ఇంటి ప్రధాన తలుపు వద్ద నాగేశ్వరరావు ఫోటో ఇప్పటికీ వేలాడుతూ ఉంటుంది. అలాంటి దొంగ జీవితంలోని సంఘటన ఆధారంగా ''టైగర్ నాగేశ్వరరావు'' సినిమా రూపొందుతోంది. 'టైగర్ నాగేశ్వరరావు' రవితేజ కెరీర్ లో ఫస్ట్ పాన్ ఇండియా సినిమా. జీవీ ప్రకాష్ కుమార్ ఈ చిత్రానికి సంగీతం సమకూరుస్తున్నారు. మధే సినిమాటోగ్రఫీ అందిస్తున్నారు. శ్రీకాంత్ విస్సా డైలాగ్స్ రాస్తుండగా.. అవినాష్ కొల్లా ప్రొడక్షన్ డిజైనర్ గా వర్క్ చేస్తున్నారు. 'దిల్ బేచరా' డైరెక్టర్ ముఖేష్ చబ్రా ఈ సినిమా టెక్నికల్ టీమ్ లో భాగం అవుతున్నారు. హీరోయిన్ తో పాటుగా ఇతర నటీనటుల వివరాలను చిత్ర బృందం త్వరలోనే వెల్లడించనుంది.



### దీపావళి కి మరింత స్టైలిష్ గా, ఎనర్జిటిక్ గా..

## జూనియర్ ఎన్టీఆర్ షో..!

బుల్లితెర ప్రేక్షకులను విశేషంగా ఆకట్టుకుంటున్న ఎవరు మీలో కోటీశ్వరులు దీపావళి పండుగ కి సరికొత్తగా ముస్తాబు అయ్యింది. ఈ పండుగ కి ఇద్దరు టాప్ మ్యూజిక్ డైరెక్టర్స్ ఎన్టీఆర్ షో లో దర్శనం ఇవ్వనున్నారు. ఒకరు థమన్ కాగా, మరొకరు దేవీ శ్రీ ప్రసాద్. అయితే ఈ దీపావళి షో కి జూనియర్ ఎన్టీఆర్ మరింత స్టైలిష్ గా రెడీ అయ్యారు. ఈ షో కి సంబంధించిన కొన్ని ఫోటోలు ప్రస్తుతం సోషల్ మీడియా లో వైరల్ గా మారాయి. ఈ ఫోటోలో జూనియర్ ఎన్టీఆర్ మరింత ఎనర్జిటిక్ గా కనిపిస్తున్నారు. ఈ షో జెమిని టీవీ లో రేపు రాత్రి 8:30 గంటలకు ప్రసారం కానుంది. ఈ షో కి అటు ప్రేక్షకులు, ఇటు అభిమానులు ఎంతగానో ఎదురు చూస్తున్నారు.



## సామ్ బాలీవుడ్ ప్లాన్ కు మరో హీరోయిన్ హెల్ప్

బాలీవుడ్ లో బిజీ అవ్వాలని సమంత ఆశ పడుతుందని గత కొన్ని రోజులుగా మీడియాలో కథనాలు వస్తున్న విషయం తెల్సిందే. సమంత ది ఫ్యామిలీ మ్యాన్ 2 వెబ్ సిరీస్ ద్వారా హిందీ ప్రేక్షకులకు బాగానే నోటెడ్ అయినట్లుగా టాక్ వినిపిస్తుంది. అందుకే ఈమెకు అక్కడ వరుసగా ఆఫర్లు వస్తాయని అంచనా వేస్తున్నారు. అయితే బాలీవుడ్ లో ఇప్పుడిప్పుడే అడుగులు వేస్తున్న సమంత వచ్చే ప్రతి సినిమాను కమిట్ అవ్వకుండా కాస్త ఆచి తూచి అడుగులు వేయాలనే ఉద్దేశ్యంతో ప్లాన్ చేస్తోంది. తన కంటే బాలీవుడ్ లో సీనియర్ అయిన తాప్సీ నుండి సమంత హెల్ప్ తీసుకోబోతుందా అంటే ఔను అనే వార్తలు వినిపిస్తున్నాయి. విశ్వసనీయంగా అందుతున్న సమాచారం ప్రకారం బాలీవుడ్ లో సినిమాను చేసేందుకు గాను సిద్దం అయిన సమంత తో తాప్సి ఒక సినిమాను నిర్మించేందుకు సిద్దం అయ్యిందట. తాప్సి ఇప్పటికే బాలీవుడ్ లో చాలా సినిమాలు చేసింది. అక్కడ మంచి విజయాలను దక్కించుకుంది. అక్కడ ఎలాంటి సబ్జెక్ట్ లు ఎంపిక చేసుకుంటే ఫలితం ఎలా ఉంటుంది అనేది తాప్సి కి బాగా తెలుసు. అందుకే సమంత ఆమెను నమ్మినట్లుగా తెలుస్తోంది. ఇటీవలే తాప్సి ఒక ప్రొడక్షన్ హౌస్ ను ప్రారంభించించింది. ఇప్పటికే ఆ బ్యానర్ లో సినిమా ల నిర్మాణం మొదలు పెట్టింది. సమంతతో ఆ బ్యానర్ లో తాప్సి ఒక సినిమాను నిర్మించేందుకు గాను ఏర్పాట్లు చేస్తుందనే వార్తలు వస్తున్నాయి. విశ్వసనీయంగా అందుతున్న సమాచారం ప్రకారం ఒక ప్రముఖ దర్శకుడు ఇప్పటికే కథను సిద్దం చేయడం జరిగిందని.. తాప్సికి ఆ కథ నచ్చడంతో సమంతతో ఆ సినిమాను నిర్మించేందుకు సిద్దం అవుతుందనే వార్తలు వస్తున్నాయి. మరి కొన్ని రోజుల్లో ఆ విషయమై మరింత క్లారిటీ స్పష్టత వస్తుందని అంతా ఆశిస్తున్నారు. సమంత కు బాలీవుడ్ లో ఖచ్చితంగా తాప్సి వల్ల ఒక మంచి ఎంట్రీ దక్కుతుందనే ఆశా భావం అందరు వ్యక్తం చేస్తున్నారు. మరో వైపు డ్రీమ్ వారియర్ బ్యానర్ లో ఒక భారీ పాన్ ఇండియా ప్రాజెక్ట్ ను కూడా సమంత చేసేందుకు ఓకే చెప్పడం జరిగింది.. అది ఇప్పటికే ప్రకటన కూడా వచ్చేసింది. ప్రముఖ హీరోలతో నటించిన సమంత ఇప్పుడు లేడీ ఓరియంటెడ్ చిత్రాన్ని బాలీవుడ్ లో చేయనుందా లేదంటే.. హీరోయిన్ గా హీరోతో కమర్షియల్ సినిమా చేస్తుందా అనేది చూడాలి. తెలుగు లో ఈ అమ్మడు చేస్తున్న సినిమాల విషయానికి వస్తే శాకుంతలం సినిమా షూటింగ్ ను ముగించింది. గుణశేఖర్ దర్శకత్వంలో రూపొందిన ఆ సినిమా పోస్ట్ ప్రొడక్షన్ వర్క్ జరుపుకుంటుంది. ఇక తమిళంలో విఘ్నేష్ శివన్ దర్శకత్వంలో ఒక ట్రైయాంగిల్ లవ్ స్టోరీ లో కూడా సమంత నటించింది. ఆ సినిమాలో విజయ్ సేతుపతి మరియు నయనతార లు కూడా నటిస్తున్న విషయం తెల్సిందే. సామ్ బ్రేకప్ తర్వాత సినిమాలతో బిజీ అవ్వాలని తీవ్రంగా ప్రయత్నాలు చేస్తున్నారు. అది కూడా బాలీవుడ్ సినిమాలతో బిజీ అవ్వాలని సమంత కోరుకుంటున్నట్లుగా తెలుస్తోంది.

## సూర్యవంశీ ఘన విజయం సాధించాలి: ఎస్ ఎస్ రాజమౌళి



అక్షయ్ కుమార్, రన్ వీర్ సింగ్, అజయ్ దేవగణ్ ప్రధాన పాత్రల్లో నటిస్తున్న సూర్యవంశీ చిత్రం నవంబర్ 5 వ తేదీన విడుదల కానుంది. ఈ చిత్రం కోసం అభిమానులు ఎంతగానో ఎదురు చూస్తున్నారు. ఈ చిత్రం విడుదల అవుతుండటం తో చిత్ర యూనిట్ కి శుభాకాంక్షలు తెలుపుతూ ఎస్ ఎస్ రాజమౌళి కీలక వ్యాఖ్యలు చేశారు. సూర్య వంశీ చిత్రం ఘన విజయం సాధించాలి అంటూ చెప్పుకొచ్చారు. ప్రస్తుతం ఉన్న కష్ట సమయాల్లో థియేటర్ల లోనే విడుదల చేయాలని ఏడాదిన్నర కాలం ఆగిన చిత్ర యూనిట్ కి హృదయ పూర్వక అభినందనలు తెలిపారు రాజమౌళి. రాజమౌళి దర్శకత్వంలో తెరకెక్కుతున్న రౌద్రం రణం రుధిరం చిత్రం లో అజయ్ దేవగన్ కీలక పాత్ర పోషిస్తున్న సంగతి అందరికీ తెలిసిందే. ఈ చిత్రం లో అల్లూరి సీతారామరాజు పాత్రలో రామ్ చరణ్, జూనియర్ ఎన్టీఆర్ పాత్రలో కొమురం భీమ్ నటిస్తున్నారు. ఈ చిత్రాన్ని వచ్చే ఏడాది సంక్రాంతి పండుగ సందర్భంగా జనవరి 7 వ తేదీన విడుదల చేసేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు.

Printed, Published & Owned by : Sajja Dhananjaya Sarath, Printed at : Apsara Printing Works, 3-2-814, Near Manjeera Lodge, Chappal Bazar, Hyderabad - 27, Published at : 6-2-29/3/13, 3rd Floor (Part 'A'), Doulat Plaza, Lakdikapul, Khairatabad Main Road, Hyderabad - 4. Editor : Sajja Dhananjaya Sarath, RNI: TELTEL / 2017 / 73383, email:editor.prajapalana@gmail.com,prajapalana2017@gmail.com Phone:040-23233989